Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinator etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
సంపుటి: 3 సంచిక: 149, పేజీలు - 08
సోమవారం, ఆగష్టు 21, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRNAKA

## తెలంగాణలోనే ధనిక బిచ్చగాళ్లు

**- నెల సంపాదన ఎంతో తెలుసా.?**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నగరాల్లోని సిగ్నల్ పాయింట్స్, బస్టాండ్స్, రైల్వేస్టేషన్స్, చౌరస్తాలో మనం చాలామంది బెగ్గర్స్‌ని చూస్తూ ఉంటారు. వారు పొట్టకూటి కోసం యాచిస్తూ కనిపిస్తారు. అయితే వీళ్లలో కొందరి సంపాదన తెలిస్తే అందరు ఆశ్చర్యపోతారు. కొంతమంది బిచ్చగాళ్లు మిలియనీర్లుగా కూడా ఉన్నారు. మెట్రోపాలిటన్లలో కొంతమంది యాచకులు బహుళ ఫ్లాట్లు కలిగి ఉన్నారంటే నమ్మాల్సిందే. అడుక్కుంటూ ఇంత సంపాదించారా అంటూ ముక్కున వేలేసుకోవాల్సిందే. అంతగా సంపాదించినా వారు ఇప్పటికీ యాచిస్తూనే ఉంటారు. కొన్ని కుటుంబాలు నెలకు రూ.1.5 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు సంపాదిస్తున్నాయి.

### అదో మాఫియా

హైదరాబాద్‌లో బిచ్చగాళ్లది ఓ మాఫియా. ఇటీవలే ఈ విషయం బయటపడింది. ఈ మాఫియా అణిచివేత సమయంలో కొన్ని విషయాలు పోలీసులకే షాక్ ఇచ్చాయి. యాచక వృత్తితో కుటుంబాలే ఉపాధి పొందుతున్నాయి. హైదరాబాద్ , సైబరాబాద్,



రాచకొండ ట్రై%--%కమిషనరేట్లలో ట్రాఫిక్ జంక్షన్ల దగ్గర వచ్చి పోయే వాహనదారుల నుంచి భిక్షను కోరుకుంటాయి. భర్త, భార్య, నలుగురైదుగురు పిల్లలు, వృద్ధులతో సహా మొత్తం కుటుంబం ఒక జంక్షన్‌ను స్వాధీనం చేసుకుంటుంది. ఇతర బిచ్చగాళ్లను అక్కడి బిచ్చం ఎత్తుకోవడానికి

6లో ▶

## అధిక అవినీతి ఫిర్యాదులు

**- కేంద్రప్రభుత్వ విభాగాల్లోని అవినీతి ఫిర్యాదులపై నివేదిక**
**- 2022 ఏడాదికి సంబంధించి మొత్తం 1.15 లక్షల అవినీతి ఫిర్యాదులు**
**- అమిత్ షా ఆధ్వర్యంలోని హోం శాఖలోనే అత్యధికం**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) 2022 ఏడాదికి సంబంధించి కేంద్ర ప్రభుత్వంలో ఉన్న అన్ని శాఖల పరిధిలో నమోదైన అవినీతి కేసులపై కేంద్ర విజిలెన్స్ కమిషన్ తాజాగా నివేదిక విడుదల చేసింది. గత సంవత్సరం అన్ని విభాగాల్లో కలిపి ప్రజల నుంచి 1.15 లక్షల అవినీతి ఫిర్యాదులు అందినట్లు నివేదికలో పేర్కొంది. ఇందులో అత్యధిక ఫిర్యాదులు కేంద్ర హోం శాఖలోనే వచ్చినట్లు కేంద్ర విజిలెన్స్ కమిషన్ వెల్లడించింది. ఆ తర్వాతి స్థానాల్లో ఇండియన్ రైల్వేలు, బ్యాంకులు ఉండటం గమనార్హం.

2022 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వంలోని అన్ని విభాగాలకు సంబంధించి మొత్తం 1.15 లక్షల ఫిర్యాదులు రాగా అందులో 85,437 ఫిర్యాదులను పరిష్కరించినట్లు కేంద్ర విజిలెన్స్ కమిషన్ వెల్లడించింది. ఇందులో మరో 29 వేల అవినీతి ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నట్లు సీవీసీ తెలిపింది. ఈ 29 వేల ఫిర్యాదుల్లో 22 వేల ఫిర్యాదులు 3 నెలలకు పైగా పెండింగ్‌లో ఉన్నట్లు స్పష్టం చేసింది. మరోవైపు




గతేడాది వచ్చిన మొత్తం 1.15 లక్షల ఫిర్యాదుల్లో అత్యధికం 46,643 అవినీతి ఫిర్యాదులు ఒక్క హోం మంత్రిత్వశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులపైనే వచ్చాయని సీవీసీ నివేదిక బహిర్గతం

6లో ▶

## బీఆర్ఎస్, బీజేపీ అభివక్త కవలలు

**- రెండు పార్టీలు నాణేనికి బొమ్మా బొరుసు లాంటివని విమర్శ**
**- బీజేపీది విభజించు పాలించు విధానమని మండిపాటు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీజేపీ, బీఆర్ఎస్‌పై పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. దేశ సంపదను తన మిత్రులకు ప్రధాని నరేంద్ర మోదీ దోచిపెడుతుంటే రాష్ట్ర సంపదను సీఎం కేసీఆర్ తన కుటుంబానికి దోచిపెడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ అభివక్త కవలలని, నాణేనికి బొమ్మా బొరుసు లాంటివని విమర్శించారు. దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని సోమాజిగూడలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ దేశ

6లో ▶

## మేం కాంగ్రెస్ లెక్క కాదు

**- సూర్యాపేట ప్రగతి నివేదన సభలో సీఎం కేసీఆర్**

**- సూర్యాపేటలో సీఎం కేసీఆర్ పర్యటన**
**- పలు ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న తెలంగాణ సీఎం**
**- జిల్లా కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించిన వైనం**
**- మెడికల్ కాలేజీ, బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు, పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు ప్రారంభోత్సవం**

సూర్యాపేట (ప్రశ్న న్యూస్) కల్లాల కాడికి కొత్త బిచ్చగాళ్లు వచ్చినట్టు ఎన్నికలు రాగానే కొంతమంది వచ్చి మాయమాటలు చెబుతారని, ప్రజలు ఆగం కావొద్దని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు అన్నారు. 'కాంగ్రెస్, బీజేపీ నేతలు ఒక్క అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారు. 50 ఏళ్లు అవకాశం ఇస్తే ఏం చేశారు' అని ఆయన ప్రశ్నించారు. ఆదివారం (ఆగస్టు 20) సూర్యాపేటలో జిల్లా కలెక్టరేట్, సమీకృత వ్యవసాయ మార్కెట్, జిల్లా ఎస్పీ కార్యాలయం, మెడికల్ కాలేజీ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన 'ప్రగతి నివేదన సభ'లో కేసీఆర్ మాట్లాడారు. సూర్యాపేటకు వరాలజల్లు ప్రకటించారు. మంత్రి జగదీష్ రెడ్డి సహా ఉమ్మడి



నల్గొండ జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పనితీరుపై ప్రశంసలు కురిపించారు. 'మనం నిర్మించుకుంటున్న కొత్త కలెక్టరేట్లను చూసి ఇతర రాష్ట్రాల వారు ఆశ్చర్యపోతున్నారు. కొన్ని రాష్ట్రాల సెక్రటేరియట్‌లు కూడా ఇంత బాగా ఉండట్లేదు' అని కేసీఆర్ అన్నారు.'ఒక్క ఛాన్స్ ఇవ్వమని అడుగుతున్నారు. 40 ఏళ్లు ఎవరు పాలించారు? వాళ్లు ఇప్పుడేమైనా పసరు తాగి వచ్చింద్రా? పింఛను వెయ్యి

6లో ▶

## పాడేరు ఘాట్ రోడ్డులో బస్సు ప్రమాదం

**- మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా**
**- తీవ్రంగా గాయపడినవారికి రూ.5 లక్షలు**



అల్లూరి (ప్రశ్న న్యూస్) అల్లూరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జిల్లాలోని పాడేరు ఘాట్‌రోడ్డులో ఆదివారం సాయంత్రం ఆర్టీసీ బస్సు లోయలో పడింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ముగ్గురు మృతి చెందగా, మరో 30 మంది గాయపడ్డారు. వీరిలో 10 మందికి తీవ్ర గాయాలు కాగా, కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. పాడేరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సు విశాఖపట్నం నుంచి పాడేరు వెళ్తోంది. ఈ క్రమంలో ఘాట్ రోడ్డు వ్యూ పాయింట్

6లో ▶

## 2024 ఎన్నికల్లో క్లీన్ స్వీప్ కు ఇదే సంకేతం

**- వైసీపీ తాజా అంచనాలు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఎన్నికల వేళ విజయం పైన అధికార, ప్రతిపక్షాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఈ సమయంలోనే ఏపీలో పంచాయితీ ఉప ఎన్నికలు జరిగాయి. ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ ఫలితాలతో టీడీపీ తమ బలం పెరిగిందని చెబుతోంది. అధికార వైసీపీ ఫలితాల లెక్కలను వెల్లడించింది. 2024 ఎన్నికల్లో క్లీన్ స్వీప్ కు ఈ ఫలితాలు సంకేతంగా పార్టీ ముఖ్య నేత విజయ సాయి రెడ్డి విశ్లేషించారు. రాష్ట్రంలో పంచాయితీ ఉప ఎన్నికలు జరిగాయి. 66 గ్రామాల సర్పంచ్ పదవులకు గాను 64 గ్రామాల్లో ఎన్నికలు జరిగాయి. వాటిలో ఏకగ్రీవమైన 30 సర్పంచ్ పదవులు వైసీపీ మద్దతుదారులకు దక్కాయి. మిగిలిన 34 సర్పంచ్ పదవుల ఎన్నికల్లో 23 చోట్ల వైసీపీ మద్దతు దారులు విజయం సాధించారు. 10 స్థానాల్లో టీడీపీ మద్దతు దారులు, ఒక

6లో ▶

## అంబాసిడర్ కారుని ఆటోమేటిక్ కారుగా మార్చిన నైపుణ్యం ఆటోనగర్ కార్మికులది

**- విజయవాడ నియోజకవర్గంలో లోకేశ్ యువగళం**
**- ఆటోనగర్ కార్మికులు, రవాణా రంగ ప్రతినిధులతో సమావేశం**
**- చైతన్యరథం తయారైంది ఇక్కడేనన్న లోకేశ్**
**- రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటోనగర్ లను అభివృద్ధి చేసే బాధ్యత తాను స్వీకరిస్తానని వెల్లడి**



విజయవాడ (ప్రశ్న న్యూస్) టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర 189వ రోజు విజయవాడ, పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగింది. విజయవాడలోని ఏ-కన్వెన్షన్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర డీవీ మేనర్, లలితా జ్యుయెలర్స్, ఎన్టీఆర్ సర్కిల్, పటమట సెంటర్, ఆటోనగర్ గేట్, వంద అడుగుల రోడ్డు, పెనమలూరు నియోజకవర్గం సనత్ నగర్, తులసీ నగర్, కానూరు, కామయ్య తోపు, సిద్ధార్థ కాలేజి, పోరంకి మీదుగా గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలోని నిడమానూరు క్యాంప్ సైట్ కి చేరుకుంది. యువనేత వెంట తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, గద్దె అనూరాధ, ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ, పార్టీ నేతలు వంగవీటి రాధా, పెనమలూరు ఇన్ చార్జి బోడె ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వైవి రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు. లోకేశ్ ఏ-కన్వెన్షన్ సెంటర్ లో రవాణా రంగం

6లో ▶

## షర్మిల అరెస్ట్

**- గిరిజన మహిళ లక్ష్మిపై పోలీసుల దాడి**
**- బాధిత మహిళను షర్మిల పరామర్శ**
**- ఆస్పత్రి ముందు బైఠాయించిన షర్మిల**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గిరిజన మహిళ లక్ష్మిపై పోలీసుల దాడి అమానుషమని వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఆదివారంనాడు బాధిత మహిళను వైఎస్షర్మిల పరామర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళ చికిత్స పొందుతున్న ఆస్పత్రి ముందు బైఠాయించారు. ఆమెకు మద్దతుగా స్థానిక నేతలతో పాటు కొందరు మహిళలు ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని షర్మిలను బలవతంగా పోలీసు వాహనం ఎక్కించారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పోలీసులు, వైఎస్ షర్మిల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఈ సమయంలో స్వల్ప తోపులాట, లాఠీ ఛార్జ్ జరిగింది. అర్ధరాత్రి మహిళ అని చూడకుండా స్వాతంత్ర్యం వచ్చిన రోజు పోలీసులు ఈ అరాచకానికి పాల్పడ్డారని ఈ సందర్భంగా షర్మిల మండిపడ్డారు. అర్ధరాత్రి మహిళ స్వేచ్ఛగా తిరిగినప్పుడే మనకు అసలైన

6లో ▶

## రష్యా ప్రయోగం విఫలం

**- చంద్రుడిపై కూలిపోయిన 'లూనా-25'**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) చంద్రుడిపై పరిశోధనల కోసం రష్యా చేపట్టిన 'లూనా 25' ప్రయోగం చివరి క్షణంలో విఫలమైంది. చంద్రుడి ఉపరితలంపై అడుగుపెట్టడానికి ముందే ల్యాండర్ కుప్పకూలిపోయింది. అనియంత్రిత కక్ష్యలో తిరిగిన తర్వాత ల్యాండర్ కూలిపోయినట్లు తెలిపింది. ఈ విషయాన్ని రష్యా అంతరిక్ష సంస్థ రోస్‌కాస్మోస్ ఆదివారం అధికారికంగా వెల్లడించింది. లూనా 25లో సాంకేతిక సమస్యలు తలెత్తాయని తొలుత రష్యా వెల్లడించింది. తర్వాత కొన్ని గంటల వ్యవధిలోనే అంతరిక్ష నౌక కూలిపోయినట్లు

6లో ▶



## రాత్రంతా మహిళపై పీఎస్‌లో థర్డ్ డిగ్రీ

**- ఎల్బీ నగర్ పోలీసులపై కేసు నమోదు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎల్బీనగర్ లో మహిళపై థర్డ్ డిగ్రీ ఘటనపై ఇదివరకే గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సీరియస్ అయ్యారు. ఈ అంశంపై తనకు నివేదిక ఇవ్వాలని డీజీపీ, సీఎస్ లను ఆమె ఆదేశించారు. తాజాగా ఆదివారం నాడు బాధ్యులైన పోలీసులపై కేసులు నమోదైంది. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసినట్లు డీసీపీ సాయిశ్రీ వెల్లడించారు. రాచకొండ సీపీ చౌహాన్ బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకున్నారని ఆమె తెలిపారు. దర్యాప్తు జరిపి వాస్తవాలు వెలికి తీస్తామన్నారు. ఓ మహిళను స్వాతంత్ర్య దినోత్సవం రోజు పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి దాడి చేసిన ఘటనలో ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్స్, ఓ ఎస్సైపై 324, 354, 379, ఎస్టీ ఎస్సీ పిఓఏ యాక్ట్ 2015 సెక్షన్స్ కింద కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. బాధితురాలి కూతురు పూజ ఫిర్యాదుతో ఎల్బీ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ 15న తన అంకుల్ చందుకి 3 లక్షల నగదు తీసుకెళ్తుండగా పోలీసులు డబ్బులు లాక్కుని దాడి చేశారని

6లో ▶

# సికింద్రాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

సీతాఫలమండి (ప్రశ్న న్యూస్) సీతాఫలమండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సీనియర్ కాంగ్రెస్ నాయకులు నోముల ప్రకాష్ రావు ఆధ్వర్యంలో డి పి సి ప్రెసిడెంట్ అనిల్ కుమార్ చేతులమీదుగా కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం సీతాఫల్మండి చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి నర్సింగ్ హోమ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ (జెండా) పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి గౌరీ శంకర్ , పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ , హాజరై శాంతి కపోతాన్ని (పావురం) ఎగరవేశారు . ఈ సందర్భంగా నోముల ప్రకాష్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గ%శీ% ఎప్పుడో అభివృద్ధి చెందిందని ఇప్పుడు కొత్తగా టిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నోముల ప్రకాష్ రావు గౌడ్ అన్నారు. ఇంతకాలం స్థానికులకు అవకాశం లేకపోవడం వల్ల ఇతరులు గెలుస్తూ వచ్చారని కానీ ఇప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ స్థానికులకే





సీటు కేటాయించే విధంగా అధిష్టానం దృష్టి సారించిందని, తనకు టికెట్ ఇస్తే అత్యధిక మెజార్టీతో గెలిచి కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని, సికింద్రాబాద్లో కాంగ్రెస్ సత్తా చాటుతామని నోముల ప్రకాష్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, సురేష్ లాల్, జగదీష్, (జగ్గు)వహీద్ భాయ్, సాయి మధుకర్, అభిషేక్, కిషోర్ యాదవ్, శ్రీశైలం యాదవ్, బండి లక్ష్మణ్, వేణు టెంట్ హౌస్, నాగులూరి అరుణ్, నాగులూరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల కే మంజూరైన ఇండ్లను ఇవ్వాలి

## ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్

### స్థానికులకే డబల్ బెడ్ రూమ్స్ ఇల్లు కేటాయించాలి



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ఉప్పల్ నియోజక వర్గంలోని అర్హులైన నిరుపేదలు, స్థానికులకే డబుల్ బెడ్ రూమ్స్ కేటాయించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రామంతపూర్ లో బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ చేపట్టిన 48 గంటల నిరసన ధర్నా నేటితో 48గంటలు గడవడంతో ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ నిరసన ధర్నాను విరమించారు. ఉప్పల్ నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకున్న 35 వేల దరఖాస్తులను పరిశీలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.రాజకీయ కోణంలో బిఆర్ఎస్ పార్టీ పాట పాడుతున్న వ్యక్తులకు మాత్రమే ఇల్లు ఇవ్వాలి, ఇల్లు ఇస్తాం అన్నట్లుగా వ్యవహరిస్తున్న తీరుని తీవ్రంగా ఖండిస్తూ 48 గంటల నిరసన ధర్నా చేపట్టడం జరిగిందని అన్నారు.అనేక కులసంఘాలు, రెసిడెన్షియల్ అసోసియేషన్స్ కూడా రావడం జరిగింది.కేంద్ర ప్రభుత్వ నిధులతో మేము ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు మంజూరైన ఇళ్లను, నిరుపేదలకే ఇవ్వాలనేది మా డిమాండ్ ప్రభుత్వానికి 48 గంటల గడువుఇస్తున్నాం,అన్ని దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించాలన్నారు.నిరుపేదలకి, స్థానికులకి ఇవ్వని పక్షంలో ప్రభుత్వంపై మాకార్యచరణ పెద్ద ఎత్తున ప్రకటిస్తామని మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ అన్నారు.నిరసన ధర్నా శిబిరానికి ఓ బి సి జాతీయ అధ్యక్షుడు డాక్టర్. లక్ష్మణ్ నైతిక మద్దతు తెలుపుతూ సంఘీభావం తెలిజేయడం జరిగింది, మరియు మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నలా హరీష్ రెడ్డి కూడా నైతిక మద్దతు తెలిపారు.ఈ నిరసన దీక్షలో దరఖాస్తుదారులతో పాటు బీజేపీ ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి, బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస చారి, రవి నాయక్, మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్, బండారు వెంకట్రావు, సోమశేఖర్ గౌడ్, ఇల్లిటం నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, వారణాసి వెంకట రమణ సంజయ్ పటేల్, సుమన్ రావు, రేవు నర్సింహా, సింగారం కార్తీక్, దేవేందర్ రెడ్డి, గోనె శ్రీకాంత్, వల్లపు జగన్ యాదవ్, తాళ్ల బాలకృష్ణ గౌడ్,ప్రకాష్, నాదం,కుమారస్వామి,సంగి స్వామి యాదవ్, తెలంగాణ సంపత్, శామీర్ పేట చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పీజీ కళాశాలకు మోక్షం వస్తుందాలి.

### డబ్బుల్ బెడ్ రూమ్ పంపిణీ ఎప్పుడో ప్రకటించాలి

### 100 పడకల హాస్పత్రిలో మెరుగైన సేవలు అందేనా

### సీపీఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )మెదక్ జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 23న నూతన కలెక్టర్ కార్యాలయం ప్రారంభానికి వస్తున్న నేపథ్యంలో నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి హామీలు ఇస్తారో అని అనేక ఆశలతో ఉన్నారని సీపీఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు అన్నారు. హైదరాబాద్ కి కూతవేటు దూరంలో ఉన్న నర్సాపూర్ నియోజకవర్గము సమస్యల వలయంగా ఉందని మండిపడ్డారు. ప్రధానంగా ప్రజలకు కావాల్సిన విద్య, వైద్యం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం ఐనదాని మండిపడ్డారు. పీజీ కళాశాల ప్రభుత్వం కేటాయించిన స్థలం లేకపోవడంతో ఉన్న కోర్సులు కుదిస్తున్నారని దీని మూలంగా విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. కోర్సులు కుదిస్తూ చివరికి పీజీ కళాశాలను ఎత్తివేసే ప్రమాదం ఉందని సీఎం కేసీఆర్ మెదక్ పర్యటనలో పీజీ కళాశాల కోసం ప్రత్యేకంగా మాట్లాడాలని గుర్తుచేశారు. నర్సాపూర్ ఏరియా హాస్పిటల్ ఏర్పాటు చేసిన సరిపోను డాక్టర్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తుచేశారు. 100 పడకల హాస్పిటల్ అని చెప్తున్న ఏదైనా అత్యవసర చికిత్స కోసం వెళితే డాక్టర్లు లేక సంగారెడ్డి లేదా హైదరాబాద్ కి పంపిస్తున్నారని గుర్తుచేశారు. నర్సాపూర్ కేంద్రంగా గత 9 ఏండ్లుగా డబ్బుల్ బెడ్ రూమ్ లు ఇస్తున్నం అని చెప్తూనే నేటికి నర్సాపూర్ నియోజకవర్గములో ఏ ఒకరికి డబుల్బెడ్ రూమ్ ఇవ్వలేరని అనేకమంది ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసి ఎప్పుడు వస్తాయో అని కలలో ఒత్తులు వేసుకొని చూస్తున్నారని గుర్తుచేశారు. అనేక గ్రామాలలో రహదారులు సరిగా లేక ప్రయాణాలు చేయాలంటే ఇబ్బందులు పడుతున్నారని ప్రత్యేక బడ్జెట్ కేటాయించి సీఎం కేసీఆర్ నర్సాపూర్ నియోజకవర్గంకు సహకరించాలని కోరారు.

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

### రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి మ్యాడమ్ బాలకృష్ణ



మెదక్ మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) దేశానికి దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మ్యాడమ్ బాలకృష్ణ కొనియాడారు. ఈ మేరకు రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ్, మాజీ కౌన్సలర్ విక్రమ్, సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి, సంజీవ్, జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ సల్మాన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి, జాకీర్, శ్రీకాంత్, అమీర్, ఫుర?న్, జాకార్యలిరాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయంరాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి మ్యాడమ్ బాలకృష్ణదేశానికి దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మ్యాడమ్ బాలకృష్ణ కొనియాడారు. ఈ మేరకు రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ్, మాజీ కౌన్సలర్ విక్రమ్, సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి, సంజీవ్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ సల్మాన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి, జాకీర్, శ్రీకాంత్, అమీర్, జాకార్య, ఫుర?న్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



జగిత్యాల్ టౌన్ (ప్రశ్న న్యూస్) భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా శాసన మండలి సభ్యులు టి.జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని స్థానిక గొల్లపెల్లి రోడ్డు బట్టివాడలో రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి రాబోయే శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా చేపట్టిన వార్డు సందర్శన కార్యక్రమంలో వార్డుల సందర్శన కార్యక్రమం జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగింది.

# మామ బ్రోకర్.. అల్లుడు జోకర్

### త్యాగం మాది.. భోగం వారిది

### మెదక్ ప్రజలకు గ్రహణం కల్వకుంట్ల కుటుంబం

### కాంగ్రెస్ ను విమర్శిస్తే ఊరుకోము

### అధికారం పోతోందనే దిగులుతో మంత్రి హరీష్ పిచ్చి కూతలు

### కాంగ్రెస్ నేత బాలకృష్ణ సీరియస్ కామెంట్స్



మెదక్ మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) మామ పాస్ బ్రోకర్ అల్లుడు మాటలు నేర్చిన జోకర్ అని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి మ్యాడమ్ బాలకృష్ణ మంత్రి హరీష్ పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ మేరకు ఆయన ఆదివారం నాడు విలేఖర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రెండు రాష్ట్రాల్లో పార్టీని పణంగా పెట్టి తెలంగాణా ఇచ్చిందని, త్యాగం తమదైతే భోగం బీఆర్ఎస్ అనుభవిస్తుందని ప్రకటించారు. పాస్ పోర్ట్ బ్రోకర్ ల కుటుంబానికి కాంగ్రెస్ ను విమర్శించే స్థాయి లేదన్నారు. గత రెండు పర్యాయాలు అధికారం ఇచ్చినప్పటికీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను సాకారం చేయడంలో కల్వకుంట్ల కుటుంబం విఫలమైందని అన్నారు. దీంతో ప్రజాదరణ కోల్పోయి అధికారం చేజారుతుందనే బాధలో మంత్రి హరీష్ మతి పోతుందన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీపై విషం కక్కుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ను విమర్శించే స్థాయి హరీష్ కు లేదన్నారు. మెదక్ జిల్లా ప్రజలకు పట్టిన గ్రహణం కల్వకుంట్ల కుటుంబమని ఆరోపించారు. ఆ కుటుంబీకుల పెత్తనంతో మెదక్ జిల్లా వనరులు తరలి పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అఫీజ్ మొల్ సాబ్, మాజీ కౌన్సిలర్ విక్రమ్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ సల్మాన్, పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి, ఎస్సీ సెల్ నాయకులు కొండ సంజీవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అశోక్ రెడ్డి, జాకీర్, ఆమీర్, జకారియా తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలేవి.?

### సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్



సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) పట్టణంలో జిల్లా ఏర్పడ్డ నుండి అనేక నిర్మాణాలు జరుగుతున్నాయని, మున్సిపల్ నియమ నిబంధనలు పాటించకుండా మున్సిపల్ ఆదాయాన్ని గండికోడుతూ యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని, వీటిపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటి కూడా స్పందించకపోవడం చాలా దుర్మార్గమని, ఎలాంటి సెట్ బ్యాకు లేకుండా నిర్మాణాలు చేస్తున్నారు. ఆపండి అని చెప్పి మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ నోటీసులు పంపించామని చేతులు దులుపుకుంటూ నిర్మాణం మొదలైనప్పటి నుండి ఫిర్యాదు చేస్తే నిర్మాణం పూర్తయిన తర్వాత కూడా మరి మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోపోకపోవడానికి కారణాలు ఏందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా లేనివాడు ఇల్లు కడితే పర్మిషన్ లేదని నానా ఇబ్బందులు పెట్టే మున్సిపల్ అధికారులు యదేచ్ఛగా నిర్మాణాలు జరుగుతుంటే చూసి చూడనట్టు వివరించడం సిగ్గుచేటని, స్వయానా మున్సిపల్ శాఖ మంత్రి ఉన్న నియోజకవర్గంలోని ఇలాంటి అక్రమ నిర్మాణాలు జరగడం విడ్డూరంగా ఉందని, మున్సిపల్ నిబంధనలు పాటించని నిర్మాణాల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోడం రమణ, సిపిఎం పట్టణ కార్యదర్శి సదానందం,సిపిఎం జిల్లా నాయకులు ఏలిగేటి రాజశేఖర్, సూరం పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల జిల్లా (ప్రశ్న న్యూస్) సారంగాపూర్ మండల పెంబట్ల గ్రామానికి చెందిన పడాల లహరిక మెదడు సంబంధిత వ్యాధి తో భాద పడుతూ ఉండగా స్థానిక నాయకులు విషయాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిమ్స్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిమిత్తం 2లక్షల50వేల రూపాయల ఎల్ ఓ సి చెక్కు ని లహారిక తండ్రి వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు జగిత్యాల లో అందజేసిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్ . ఎల్ ఓ సి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కి లహరిక కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలో విజేతలకు బహుమతులు అందజేసిన - బండి రమేష్

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) రెయిన్బో స్కై ఆధ్వర్యంలో జరిగిన తొమ్మిదవ తెలంగాణ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ 2023 పోటీలు దిగ్విజయంగా ముగిసాయి. ఎంతో ఉత్సాహంగా ఈ పోటీల్లో బాల బాలికలు పాల్గొన్నారు. బాలికల విభాగంలో సింగిల్స్ విజేతగా లక్ష్మీ రిద్వాని, టైటిల్ గెలుచుకున్నారు. రన్నర్ అప్ గా అనుసంజన రెండో స్థానంలో నిలిచారు. ఇక బాలుర విభాగంలో సింగిల్స్ విజేతగా జాగర్లమూడి యువ సూర్య టైటిల్స్ సొంతం చేసుకున్నారు రన్నర్ ఆఫ్ గా కృష్ణ భార్గవ్ నిలిచారు బాలికల డబుల్స్ విభాగంలో లక్ష్మీ రిజ్వాని సరయు జంట టైటిల్ గెల్చుకోగా రన్నర్సుగా ఆరాధ్య రెడ్డి అవని రెడ్డి నిలిచారు. బాలుర డబుల్ వీభాగంలో యువ సూర్య మోహన్ కృష్ణ మోహన్ విజేతలుగా నిలవగా రన్నర్స్ గా గిరివాసం శశాంక్ వనమాల నిలిచారు. మిక్స్ డబుల్స్ విభాగంలో మోహన్ కృష్ణ లక్ష్మీ రిజ్వేల్ టైటిల్ విజేతలకు బండి రమేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేయడంతో పాటు ప్రైజ్ మనీ,సర్టిఫికెట్స్ కూడా అందించారు. ఈ కార్యక్రమంలో టీవీ9 సీఈఓ రజినీకాంత్ రంగారెడ్డి డిస్ట్రిక్ట్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కె లక్ష్మణ్ రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాసరావు గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముసరాంబాగ్ ఎక్స్ కార్పొరేటర్ సామ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ప్రవాస యోజన



జగిత్యాల్ (ప్రశ్న న్యూస్) ఎమ్మెల్యే ప్రవాస యోజన కార్యక్రమంలో భాగంగా జగిత్యాల్ నియోజకవర్గంలో 8 రోజుల పర్యటనకు విచ్చేసిన కర్ణాటక రాష్ట్ర బిజెపి ఎం.ఎల్.సి బి.జి.పటిల్ ని శాలువతో సన్మానించి స్వాగతం పలికిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్. బోగ. శ్రావణిప్రవీణ్, జగిత్యాల్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్ ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దెల గంగరాజు, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి అనిల్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు వున్నారు.

## సంపాదకీయం

# కాలం కార్ఖానా

కాలం ఒక కారా?నా. మనం నేల మీద పడిన క్షణం నుంచి కాలం కారా?నాలో మన కోసం ఉత్పత్తి మొదలైపోతుంది. ఆ ఉత్పత్తులలో మనకు కావలసిన రకరకాల ఆహార్యాలు, ఆలోచనలు, రుచులు, అభిరుచులు, అలవాట్లే కాదుబీ వాటిని నియంత్రించే హద్దులూ ఏర్పడిపోతాయి. పుట్టిన మరుక్షణం నుంచి కాలం మనకు తెలియకుండానే మనతో కలసి నడుస్తుంది, మనల్ని నడుపుతుంది. కానీ మనం ఆ సంగతి గుర్తించం, మనల్ని మనమే నడుపుకుంటున్నామనుకుంటాం.

అంతా మన ప్రయోజకత్వమేననుకుని విర్రవీగుతాం. కాలాన్ని కేలండర్‌గా మార్చి గోడకూబీ గడి యారంగా మార్చి మణికట్టుకూ బంధించామనుకుంటాం. కానీ గుప్పిట్లో నీళ్ళు వేళ్ళ సందుల్లోంచి జారిపోయినట్టుగా కాలం కూడా ఏ బంధనాలకూ లొంగకుండా జారుకుంటూనే ఉంటుందన్న వాస్తవం మన తెలివిని నిరంతరం వెక్కిరిస్తూనే ఉంటుంది.

కాలంలో ఒకానొకనాడు మనిషి నగ్నత్వాన్నే ఒంటికి చుట్టుకున్నాడు. తర్వాత తర్వాత ఒళ్ళంతా వస్త్రంతో కప్పుకోవడమే సంస్కారంగా, నాగరికతగా మారింది. మొన్నటికి మొన్న, తగినంత తిండికీ, చాలినంత ఆచ్ఛాదనకూ నోచుకోని ఈ దేశంలోని కోట్లాది నిరుపేదల బతుకు టద్దంగా మారుతూ మోకాళ్ళు దాటని అంగవస్త్రాన్ని మొలకు చుట్టుకోవడం ఆదర్శం కాదు, అవసరమనుకున్నాడు మహాత్మా గాంధీ.

ఆ తర్వాత స్త్రీ పురుష వస్త్రధారణ అనేకానేక మార్పుల మలుపులు తిరుగుతూ ఒంటినిండా కప్పుకోవడమనేది 'అనాగరికం'గా మారి గాంధీగారి అంగవస్త్రంలా మోకాళ్ళు దాటని షార్ట్స్ ధరించడం అతి నవీనమైన పోకడగా మారింది. కాలం చేసే చిత్రాలు అలా ఉంటాయి. అది మన పట్టు తప్పించుకుంటూ ముందుకే కాదు, వెనక్కీ, పక్కలకీ కూడా పరుగులెడుతూ మనతో ఆడుకోగలదు.

కాలం అఖండంగా ఉంటూనే నిన్న, నేడు, రేపు రూపంలో ఖండితంగానూ ఉంటుంది. కానీ మన ఊహాపోహలకు, జీవనగమనానికి మేకులు దిగేసి వర్తమానమనే కట్టుకొయ్యకు బంధించి ఉంచుతుంది. కవి ఎంత క్రాంతదర్శి అయినా ఆ మేకుబందీ నుంచి పూర్తిగా తప్పుకోలేడు. రేపటి కాలంలో పోస్ట్ మ్యాన్ ఆరోవేలుగా మారబోతున్నాడని తెలిసి ఉంటే దేవరకొండ బాలగంగాధర తిలక్ ప్రసిద్ధ కవిత 'తపాలా బంట్రోతు' ఏ రూపం దిద్దుకొని ఉండేదో! 'దేశాంతరగతుడైన ప్రియుడి వార్త' మొబైల్ రూపంలో అరచేతి దూరంలో ఉన్న ఈ రోజున, ఏ అమ్మాయీ 'పద్దెనిమిదేళ్ళ పడుచుదనాన్ని భద్రంగా దాచి పళ్లెరంలో పెట్టి ప్రాణనాథుడి కందించా'లనే ఆశతో, 'చూపులు తుమ్మెద బారులు కట్టి' పోస్ట్ మ్యాన్ కోసం ఎదురుచూడాల్సిన అవసరమే లేదు.

చిరునవ్వుతోనే కబురు లేదని చెప్పి వెళ్లిపోతున్న తపాలా బంట్రోతు వెనుక ఆ కళ్ళు 'విచ్చిన రెండు కల్హార సరస్సులు' కావలసిన అవసరమూ లేదు. అలాగని ప్రియుడి వార్త కోసం పడుచు దనం పడే ఆరాటం కాలభేదాలకు అతీతంగా నిత్యనూతనమూ అవుతుంది కనుక ఒక అపురూప భావస్పందన కలిగించే కవితగా అది భవిష్యత్తులోకి తన అస్తిత్వాన్ని పొడిగించుకుంటూనే ఉంటుంది. మరోపక్క గతకాలపు చరిత్ర శకలంగానూ మారుతుంది.
గతంపై మసక తెర కప్పి మాయ చేయడం కాల స్వభావాలలో ఒకటి. మన పాదముద్రలు గతంలోకి వ్యాపించి ఉన్నాయన్న ఎరుక తప్పి, మన నడక వర్తమానంలోనే మొదలైందని అపోహ పడతాం. నేడు మన కళ్ళముందు ఉన్నవే నిత్యాసత్యాలు కావనీ, మొదటి నుంచీ ఈ ప్రపంచం ఇలాగే లేదనీ కొంత తెలిసినా కొంత తెలియనట్టే భ్రమావలయంలో గడుపుతూ ఉంటాం.

# నాగుల పంచమి ప్రత్యేకత

శ్రావణ మాసం శుక్ల పక్ష పంచమిని నాగ పంచమిగా హిందువులు జరుపుకుంటారు నాగ పంచమి విశిష్టతను సాక్షాత్తు పరమ శివుడే స్కంద పురాణంలో వివరించాడు.



**విశిష్టత..**

పురాణ కాలం నుండే భారతీయులు ప్రకృతిని ఆరాధించే సంప్రదాయాన్ని అనుసరిస్తున్నారు. స్కంద పురాణంలో నాగుల పంచమి విశిష్టతను సాక్షాత్తు ఆ పరమ శివుడే వివరించాడు. ఆదిశేషుని సేవకు సంతోషించిన శ్రీమహావిష్ణువు ఓ వరం కోరుకోమంటే అందుకు శేషుడు తాము ఉద్భవించిన పంచమి రోజు నాడు సృష్టిలోని మానవాళి అంతా సర్ప పూజలు చేయాలని ప్రార్థించాడు. ఆదిశేషుని కోరికను మన్నించిన శ్రీహరి శ్రావణ శుద్ధ పంచమి రోజున సర్ప పూజలు చేస్తారని అనుగ్రహించారు.

**సంతాన భాగ్యం కోసం..**

ఈ పంచమి నాడు నాగులను పూజించి, గోధుమలతో చేసిన పాయసాన్ని నైవేద్యంగా సమర్పిస్తారు. పగలంతా ఉపవాసం ఉండి, రాత్రికి ఆహారం తీసుకుంటారు. నాగుల పంచమి రోజున నాగులను పూజించిన వారికి విష బాధలు ఉండవు. పవిత్రమైన ఈ రోజున సర్పస్తోత్రాన్ని పారాయణం చేసిన వారికి ఇంద్రియాల వల్ల ఏర్పడే రోగాలు బాధించవు. సంతానం లేని దంపతులు నాగపూజ చేస్తే వంశాభివృద్ధి, కార్యసిద్ధి ప్రాప్తించి కాలసర్ప, నాగదోషాలు తోలగుతాయి.

**రాహు కేతు దోషాల నివారణకు..**

నాగుల పంచమిని బ్రహ్మదేవుడు, ఆదిశేషుని అనుగ్రహించిన రోజుగా పరిగణిస్తారు. నాగుల చవితి మాదిరిగానే నాగుల పంచమి నాడు నాగ దేవతను పూజించి, పుట్టలో పాలు పోస్తారు. సర్పపూజతో సంతాన ప్రాప్తి, రాహు-కేతు దోషాలు తొలగిపోతాయి. నాగుల పంచమి రోజున శ్రీకాళహస్తీశ్వరునికి అభిషేకం చేసిన వారికి సకల సంపదలు కలిగి, రాహు, కేతు, సర్ప, కాలసర్ప దోషాలు తొలగిపోతాయి. నాగుల పంచమి రోజున అనంత పద్మనాభ స్వామికి అభిషేకం, అలంకారాలు చేయించిన వారికి ఈతి బాధలు తొలగి, ఆర్థిక ఇబ్బందులు సమసిపోతాయి. త్రేతాయుగంలో లక్ష్మణుడిగా, ద్వాపర యుగంలో బలరాముడిగా ఆదిశేషుడు అవతరించాడు. యమునా నదిలో శ్రీకృష్ణుడు కాళీయ మర్దనం చేసిన రోజునే నాగుల పంచమి గాను గరుడ పంచమిగాను జరుపుకుంటారని ఆధ్యాత్మిక వేత్తలు పేర్కొన్నారు. నాగుల పంచమి రోజున పుట్టకు పూజలు చేసి పాలు పోస్తారు. నాగదేవతలకు నీరు, పాలు, పసుపు, కుంకుమతో అభిషేకం చేసి పసుపు రంగు దారాలను చేతికి కట్టుకుంటారు. కొందరు బంగారం, వెండితో నాగదేవత బొమ్మలను తయారు చేసి పూజలు చేస్తారు. ఈ రోజున మట్టి తవ్వడం, చెట్లను నరకడం చేయకూడదని పెద్దలు సూచించారు. కశ్యప ప్రజాపతి, ఆయన భార్యలు వినత, కద్రువల సంతానమే గరుత్మంతుడు, నాగులు. శ్రావణ పంచమి రోజే వినతకు గరుత్మంతుడు, కద్రువకు నాగులు జన్మించారు. కావున ఈ రోజును నాగుల పంచమి, గరుడ పంచమి అనే పేరుతో పిలుస్తారు. అలాగే గరుత్మంతుడు లాంటి మాతృభక్తి కలిగిన సంతానం కలగాలని స్త్రీలు గరుడ పంచమి వ్రతం చేస్తారు.
ఈ నాగుల పంచమి, అంతర్గత శక్తుల మేల్కొలుపు, పరివర్తన, ఆధ్యాత్మిక జ్ఞానోదయాన్ని సూచిస్తుంది. మానవులలో నిద్రాణమై ఉన్న కుండలినీ శక్తితో సర్పాలు కూడా సంబంధం కలిగి ఉంటాయి.



రవికుమార్ సంతోజు
భడంగ్ పేట్

# అటు భద్రాద్రి.. ఇటు పాపికొండలు

- పర్యాటక సందడి షురూ - శైవక్షేత్రాల సందర్శనకు చలో
- సిటీ టూర్.. అనంతగిరి పర్యటన
- తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రత్యేక ప్యాకేజీలు


పర్యాటక సందడి తిరిగి మొదలైంది. కోవిడ్ కారణంగా చాలా కాలంగా ఇళ్లకే పరిమితమైన నగరవాసులు కాలక్షేపం కోసం పర్యటనలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ పర్యాటకుల అభిరుచికి అనుగుణమైన ప్యాకేజీలను రూపొందించింది. నగరంలోని చారిత్రక, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఏసీ, నాన్ ఏసీ బస్సుల్లో హైదరాబాద్‌ను సందర్శించే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది.



**ప్రకృతి ఒడిలో..** పాపికొండల యాత్ర: ఇది ప్రతి శుక్రవారం ఉంటుంది. రాత్రి 8.30 గంటలకు బయలుదేరుతారు. శనివారం ఉదయం భద్రాద్రికి చేరుకుంటారు. శ్రీరాముడి దర్శనం అనంతరం పర్ణశాలకు వెళ్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం పాపికొండలకు వెళ్తారు. రాత్రికి కొల్లూరులోని బ్యాంబూ హట్స్‌లో బస ఉంటుంది. మరుసటి రోజు బయలుదేరి తిరిగి నగరానికి చేరుకుంటారు. పెద్దవారికి చార్జీ రూ.4,594 ఉంటుంది. పిల్లలకు ఇందులో 80 శాతం వరకు చార్జీ ఉంటుంది.

**ఆధ్యాత్మికం.. రమణీయం..** అనంతగిరిహిల్స్: వికారాబాద్ సమీపంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతం అనంతగిరి విహారం కోసం నగరం నుంచి ఉదయం 9 గంటలకు బయల్దేరి రాత్రి 8 గంటలకు తిరిగి చేరుకుంటారు. అనంతగిరి కొండల్లో రమణీయమైన ప్రకృతిని ఆస్వాదించడంతో పాటు, పద్మనాభస్వామి ఆలయాన్ని సందర్శించవచ్చు. ఈ టూర్ కోసం పెద్దవారికి రూ.900, పిల్లలకు రూ.720 చొప్పున చార్జీ ఉంటుంది.

**సిటీ టూరు.. బోటు షికారు..** సిటీ టూర్‌లో భాగంగా బిర్లా టెంపుల్, నిజామ్ మ్యూజియం, చౌమొహల్లా ప్యాలెస్, చార్మినార్ (బయట నుంచి మాత్రమే), జూపార్కు, తారామతి బారాదరి, గోల్కొండ తదితర పర్యాటక ప్రాంతాలను సందర్శించవచ్చు.ఈ పర్యటన కోసం ఏసీ వాహనాల్లో రూ.350, నాన్ ఏసీ వాహనాల్లో రూ.250 వరకు చార్జీ ఉంటుంది. పర్యటనలో భాగంగా టిఫిన్, భోజనం, వివిధ ప్రాంతాల్లో సందర్శన టికెట్ల రుసుము పర్యాటకులే చెల్లించాల్సి ఉంటుంది. రవాణా సదుపాయాన్ని మాత్రమే పర్యాటక అభివృద్ధి సంస్థ కల్పిస్తుంది. హుస్సేన్‌సాగర్‌లో బోటు షికారు కూడా అందుబాటులోకి తెచ్చారు. కాకతీయ రీజియన్ యాత్ర: ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ నుంచి బస్సు బయలుదేరుతుంది. 2వ రోజు రాత్రి 9 గంటలకు తిరిగి చేరుకుంటారు. కాళేశ్వరం, రామప్ప, వేయిస్తంభాల గుడి, యాదాద్రి, కీసర తదితర పుణ్యక్షేత్రాల సందర్శన ఉంటుంది. పెద్దవారికి రూ.1,550, పిల్లలకు రూ.1,320 చొప్పున చార్జీ ఉంటుంది.







**శైవ క్షేత్రాల సందర్శన..**

శాతవాహన యాత్ర: ఈ పర్యటన కోసం నగరం నుంచి ప్రతి సోమవారం ఉదయం 7 గంటలకు బయలుదేరి తిరిగి రాత్రి 10 గంటలకు చేరుకుంటారు. వేములవాడ, కొండగట్టు, ధర్మపురి తదితర ఆలయాల సందర్శన ఉంటుంది. బస్సు చార్జీ పెద్దవారికి రూ.1300, పిల్లలకు రూ.1040 చొప్పున ఉంటుంది. ఆలయ ప్రవేశ రుసుము, భోజనం వంటివి పర్యాటకులే ఏర్పాటు చేసుకోవాలి. పంచారామాలకు:
ఆంధ్రప్రదేశ్‌లోని పంచారామాలకు కూడా హైదరాబాద్ నుంచి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ఇది 3 రోజుల పాటు ఉంటుంది. ఉదయం 9 గంటలకు బయల్దేరి 3వ రోజు ఉదయం 7 గంటలకు తిరిగి నగరానికి చేరుకుంటారు. అమరావతి, పాలకొల్లు, భీమవరం, ద్రాక్షారామం, సామర్లకోట క్షేత్రాలను సందర్శించవచ్చు. పెద్దవారికి రూ.3,500, పిల్లలకు రూ.2,800 చొప్పున చార్జీలు ఉంటాయి.

**బుకింగ్ ఇలా..** ఈ పర్యటనల కోసం తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.ఆన్‌లైన్‌లోనే టికెట్లు బుక్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం 040%-- 29801040, 98485 40371

## సాయి సుశీల ట్రేడర్స్ ను ప్రారంభించిన
### - కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి లోని మార్థండ నగర్, న్యూ హాఫీజ్ పేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సాయి సుశీల ట్రేడర్స్ ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ ను శాలువాతో సత్కరించి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వయం ఉపాధి మార్గం ఎంచుకొని పది మందికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయడం అభినందనీయమని అన్నారు. ధరలు, నాణ్యత విషయంలో వినియోగదారుల నమ్మకాన్ని పెంచే విధంగా వ్యాపారం నిర్వహించి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, గోధ నరేందర్ యాదవ్, బాలయ్య యాదవ్, కృష్ణ యాదవ్, విశ్వనాధ్ యాదవ్, సంగమేశ్వర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ఖాదర్, కృష్ణ యాదవ్, సైదులు, జహీద్ ఖాన్, అలీ, గాఫుర్, తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో
# ఇరువర్గాల ఘర్షణ

**ఒకరిపై ఒకరు దాడులు విరిగిన కుర్చీలు**

**బీఆర్ఎస్ పార్టీకి రెడ్ కార్పొరేట్ వేస్తున్నారని కేటీఆర్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఎద్దేవా**



సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు తారాస్థాయికి చేరింది. ఏకంగా పరస్పర దాడులు చేసుకునే వరకు వచ్చాయి. గత కొంతకాలంగా కేసీఆర్ మేనల్లుడు కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి చీటీ ఉమేష్ రావు సిరిసిల్ల టికెట్టుపై ఆశ పడుతున్న విషయం విదితమే. ఈ క్రమంలో ఉమేష్ రావు, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మధ్యలో వర్గ విభేదాలు మొదలయ్యాయి. కాగా ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి నేతల సమావేశం నిర్వహించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీలోకి పలువురు చేరారు. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో కేకే మహేందర్ రెడ్డి ఫోటో లేకపోవడం, ముస్తాబాద్ మండల అధ్యక్షుడుకి తెలియకుండా ఉమేష్ రావు కొంత మందిని పార్టీలోకి ఆహ్వానించడం ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. ఈ క్రమంలో జిల్లా పార్టీ కార్యాలయంలో ఇరు వర్గాల నేతలు కుర్చీలతో పరస్పర దాడులు చేసుకున్నారు. దాంతో పలువురు నేతలకు స్వల్ప గాయాలు కావడంతో రక్తం కారుతున్న వారిని ఆసుపత్రికి తరలించారు. కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. దీన్ని బట్టి సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ మరింత దిగజారిపోయిందని వీరి వర్గ పోరుతో బీఆర్ఎస్ పార్టీకి కార్పొరేట్ వేస్తున్నారని, పుంజుకుంటుందన్న కాంగ్రెస్ పార్టీని సొంత నేతలే తుంగలో తొక్కుతున్నారని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## శిరస్త్రాణం లేకుండా ప్రయాణించొద్దు

**-వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి**

**-రూరల్ సీఐ డి. దశరథ రామారావు**



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాలబారి నుండి ప్రాణాల్ని కాపాడుకోవాలని గూడూరు రూరల్ సీఐ డి. దశరథ రామారావు పేర్కొన్నారు. వాహనదారులు ఎల్లప్పు దూ అప్రమత్తంగా ఉండాలని సీఐ వాహనదారులకుసూచించారు.వాహన చోదకులకు రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలని . ఆపద సమయంలో హెల్మెట్ రక్షణగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ విధిగా

వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. శనివారం వద్ద వాహనాలు తనిఖీ నిర్వహించారు. పలువాహనాలకు జరిమానాలు విధించారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ,లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.హెల్మెట్ రక్షణ కవచం లాంటిదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. సురక్షితంగా గమ్యాలను చేరుకోవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనల గురించి తెలియజేయాలని సూచించారు. యువత అత్యుత్సాహంతో అతివేగంగా వాహనాలను నడిపి రోడ్డు ప్రమాదాల బారి పడకూడదన్నారు.హెల్మెట్ రక్షణ కవచం లాంటిదని, ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా ఈ నిబంధన పాటించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ఫోనలో మాట్లాడుతూ డ్రైవ్ చేయడం, పరిమితికి మించి ప్రయాణికులు వాహనాల్లో వెళ్లడం వంటివాటిని నియంత్రించగలిగితే రోడ్డు ప్రమాదాలు జరగవని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు సురక్షితంగా నడపాలని మిమ్మల్ని నమ్ముకుని మీ కుటుంబాలు ఉన్నాయని సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని ఆయన వాహన చోదకులకు సూచించారు.వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా అనుసరించాలన్నారు. ప్రమాదాలు జరిగినపుడు వెంటనే హాస్పిటల్‌కు చేర్పించి ప్రాణాలు రక్షించాలని కోరారు. రోడ్లపై వాహనాలు నడిపేటప్పుడు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. వాహనానికి సంబంధించి ఆర్సీ, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పొల్యూషన్ సర్టిఫికెట్‌తో పాటు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహన తనిఖీలు నిర్వహించారు. లైసెన్స్ లేకుండా, వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా, అతి వేగంగా వెళుతున్న, ట్రిపుల్ రైడ్ చేస్తున్న, మైనర్లు నడుపుతున్న పలు వాహనాలను తనిఖీ చేసి జరిమానా విధించారు. ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్లకు ప్రత్యేకంగా సీఐ దశరథ రామారావు కౌన్సిలింగ్ ఇచ్చారు.

## బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు
# తెచ్చిందే రాజీవ్ గాంధీ

**- భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 79వ జయంతి వేడుకలు**

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్**

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్**





శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాదాపూర్ డివిజన్ ఆదిత్య నగర్ లో ఈ రోజు భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 79వ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ జయంతి వేడుకలకు హాజరై ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను మరువలేనివని వారు లేని లోటు ఎప్పటికీ తీరనిదని అన్నారు. వారు చేసిన కార్యక్రమాలు బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకరావడం జరిగిందని అన్నారు. ఇప్పటికి ప్రతి మారుమూల గ్రామాలలో బడుగు బలహీన వర్గాలు గిరిజన ఎస్సీ, ఎస్టీ, బీసి మైనారిటీ, వంటి నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నవి అంటే అది రాజీవ్ గాంధీ వల్లనేఅని గుర్తు చేశారు. దేశానికి కంప్యూటర్, మొబైల్ వంటి ఎలక్ట్రానిక్ ఆధునాతన టెక్నాలజీ తీసుకురావడం ఘనత రాజీవ్ గాంధీ గారిదే.

ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు మహిపాల్ యాదవ్, నర్సింలు గౌడ్, రాములు గౌడ్,గఫుర్, సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజన్, కుమార్ సాగర్, ముషరాఫ్, అసద్ శాంసన్,మహిళా కాంగ్రెస్ నాయకులు రేణుక, లక్ష్మి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియాలో "కెసిఆర్ కృతజ్ఞత సభ"





మెల్బోర్న్( ప్రశ్న న్యూస్) ఎన్నారై బీఆర్ఎస్ ఆస్ట్రేలియా ఆధ్వర్యంలో మెల్బోర్న్ లో కెసిఆర్ కృతజ్ఞత సభ ఘనంగా నిర్వహించారు.దేశంలో రైతును రాజు చెయ్యాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుబంధు, రైతు రుణమాఫీ,రైతు భీమా లాంటి పథకాల్ని ప్రవేశపెట్టడమే కాకుండా అహర్నిశలు వారి అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు , అలాగే ఇటీవల కాలంలో ఆర్టీసీ ఉద్యోగుల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన సందర్భంగా సీఎం కేసీఆర్ కృతజ్ఞత సభ నిర్వహించడం జరిగిందని ఎన్నారై బీఆర్ఎస్ ఆస్ట్రేలియా ఇంచార్జ్ అనిల్ బైరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై బీఆర్ఎస్ ఆస్ట్రేలియా ఇంచార్జ్ అనిల్ బైరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ రైతు పక్షపాత పార్టీ అని రైతుల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడే పార్టీ అని పేర్కొన్నారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఏర్పడిన తర్వాత ఎంతో అభివృద్ధి జరిగిందని అన్ని కులాలు అన్ని మతాల వారికి సంక్షేమ పథకాలు అందుబాటులో ఉండేలా తీర్చిదిద్దారు గత పది సంవత్సరాలలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని అన్ని రంగాలలో ఇక కేటీఆర్ ఆధ్వర్యంలో ఐటీ రంగంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని ఇక ముమ్ముందు కూడా అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలని, తెలంగాణ రాష్ట్రం ఇంకా అభివృద్ధి చెందాలంటే అది బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ఎన్నారైలు ప్రగాఢంగా భావించారని తెలిపారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుపడుతుంది దేశం కూడా బాగుపడుతుందని, ఎన్నారై లో ఉన్న చాలామంది రైతు కుటుంబాలు నుండి వచ్చిన వాళ్లే అని రైతుల ఇబ్బందులు తెలుసుకొని కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీ ఏ నినాదంతో అయితే అధికారంలోకి వచ్చిందో నీళ్లు నిధులు నియామకాలు అన్నీ కూడా సక్రమంగా జరుగుతున్నాయని కొనియాడారు. మరొకసారి తెలంగాణ లో అధికారం బీఆర్ఎస్ పార్టీకే కట్టబెట్టాలని ఎన్నారై లందరూ కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పంజాబ్, గుజరాత్ కమ్యూనిటీ కి సంబంధించిన లీడర్లు మాట్లాడుతూ కెసిఆర్ భారత దేశంలో ఎక్కడలేని విధంగా రైతులకోసం ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని,ఇలాంటి నాయకుడు రాష్ట్రానికి పరిమితం కాకుండా రానున్న రోజుల్లో దేశానికి నాయకత్వం వహించాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. మిగతా రాష్ట్రాల్లో కూడా తెలంగాణ రాష్ట్రంలో లాగానే అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని ఆశించారు.

ఆస్ట్రేలియా లో పార్టీ కార్యాక్రమాలు నిర్వహించే అవకాశం కలిపించిన పార్టీ అధ్యక్షులు కెసిఆర్ కి , వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి , ఎమ్మెల్సీ కవిత కి కృత్ఙతలు తెలియజేసిన ఎన్నారై ఆస్ట్రేలియా ఇంచార్జ్ అనిల్ బైరెడ్డి. ఈ కార్యక్రమంలో ఎన్నారై బి ఆర్ ఎస్ నాయకులు రమేష్ ముత్యాల మధు పార్స రవీందర్ చుక్క సత్యనారాయణ గుండా మధు పైల కార్తీక్ విద్యాసాగర్ రాయల సాయిరాం సందీప్ అనిల్ వంశీ సురభి కుల్విందర్ బాజువ హర్మేందర్ సింగ్ దిలీప్ రెడ్డి అవినాష్ సంతోష్ రెడ్డి గోపి శ్రవణ్ బల్మూరి అనిల్ రాఘవేంద్ర ఆకాష్ మరియు సురేష్ రేపాల అవినాష్ ఆకాష్,ఇతర తెలంగాణ సంఘ నాయకులు పుల్లారెడ్డి రాజు వర్ధన్ రెడ్డి దీపక్ కిరణ్ ప్రవీణ్ దేశం కర్ర శ్రీనివాస్ నవీన్ బైరెడ్డి ఓబుల్ రెడ్డి హరీష్ రెడ్డి శేఖర్ శ్రీకాంత్ శ్రీధర్ పలువురు పాల్గొన్నారు.

# మార్కెట్ ఎన్నికల్లో చక్రం తిప్పుతున్న తలసాని శంకర్ యాదవ్






కంటోన్మెంట్ ( ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ ఎన్నికలు ఆరు దశాబ్దాల తర్వాత జరుగుతున్నాయి.2021 డిసెంబర్ 20 న బోయిన్పల్లి మార్కెట్గా నామకరణం చేసిన అధికారులు.గడిచిన ఇరవై రెండు ఏళ్లు గా సోమ దేవేందర్ రెడ్డి, తలసాని శంకర్ యాదవ్ కమిటీ లో సేవలందించారు.

వారి సేవలో లోపమో ? కాలం కన్నెర్ర చేసిందో ? కానీమార్కెట్లో ట్రైడర్స్ లోఅసంతృప్తి సెగలు రేపుతున్నాయి .ఈ నేపథ్యంలో కొందరు బాహాటంగానే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అసలు సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ లో 159 మందికమీషన్ ఏజెంట్లు ఉండగా,జనరల్ బాడీ సమావేశంలో కమిటీ రద్దెయిన వేంటనే ఆశావాహుల్లో కొత్త ఆలోచనలకి నాంది పలికింది.ఏదేమైనా అసోసియేషన్లో కీలక పదవులు సొంతం చేసుకోవాలనే ఆత్రుత్తలో ఆగంమాగం అవుతున్నారు.18/08/23 శుక్రవారం కమిటీ రద్దు అయినప్పటి నుంచి పెద్దలు పేరు పేరునా అందరినీ మందలీయడం మొదలుపెట్టారు.సికింద్రబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ తాజా మాజీ జనరల్ సెక్రటరీ తలసాని శంకర్ యాదవ్ తనదైన శైలిలో ప్రచారం మొదలు పెట్టారు.అసలు బోయిన్పల్లి మార్కెట్లో కీలకమైన వ్యక్తులుఅత్యధిక మెజారిటీ కల్గిన "గోల్లకుర్మా" సామాజికానికి చెందిన వారే ఏఎంసీ లో ఉన్నారు.గతయాభై ఏళ్ల అనుభవం ఉన్న తలసాని శంకర్ యాదవ్ తనసామాజిక వ్యక్తిలతో చర్చిస్తూ,భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల్లో మన కులం నుంచి ఓఅధ్యక్షుడిగా బరిలో దిగు

తున్నాను నన్ను ఆశీర్వదించండి అంటూ పలువురిని కోరుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఈ లెక్కన తలసాని దూసుకుపోతే తల మీద కిరీటం ఖాయం అంటున్నారువిశ్లేషకులు.

కానీ బోయిన్పల్లి మార్కెట్లో మాత్రం ఓటరు నాడీ మరోలా ఉంది, ప్రస్తుతం అభ్యర్థులు సభ్యులు ఆలోచనలకు సమీపంలో ఉంటారా ,లేదా ?ఏదేమైనా బోయిన్పల్లి మార్కెట్లో జరగబోయే ఎన్నికల్లో హేమా హేమీలు పోటీలో ఉండడం, అదిగాక రెండు పదువులకే గట్టి పోటీ పెరగడంతో ఆశావాహులల్లో ఆలోచనలుతలకిందులుగా తపస్సు చేస్తున్నాయి.

రెండు పక్షల్లో తేలనున్న ఫలితాలు ఎవరికి అనుకూలంగాను , ఎవరికి వ్యతిరేకంగాను వస్తాయో అప్పటిదాకా వింత విశేషాలు చూడాల్సిందే.కానీ మునుమెప్పడు సీరియస్ లేనితలసాని శంకర్ యాదవ్ ఈఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం బోయిన్పల్లి మార్కెట్లో ఆసక్తి నెలకొంది.రాబోయే రెండు రోజుల్లో అభ్యర్థులు వారి ఎజెండా లు ప్రవేశపెట్టబోతున్నారు.వారి ఎజెండా లుఏవిధంగా ఉండబోతున్నాయో.దాని వల్ల ఎంత మైలేజ్ ఇస్తుందో ఎదురు చూడాల్సిందే.మార్కెట్లో మాత్రం ఈ ఎన్నికలుఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నారు. ఎన్నికల పుణ్యమా అంటూ ట్రైడర్స్ లో వర్గపోరు బలంగా మొదలైంది.

సార్వత్రిక ఎన్నికల తరహాలోజరగబోయే బోయిన్పల్లి ఎన్నికల్లో సభ్యులకు తాయిలాలు రూపంలో ఎరవేస్తారా లేదా చూడాలి.కానీ బోయిన్పల్లి మార్కెట్లో గతంలో 23/08/14 జరిగినట్లు జరిగితే మార్కెట్ నిభగవంతుడు కూడా కాపాడలేడు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కమీషన్ ఏజెంట్లు.

# ఉద్యమకారులకు మొండి చెయ్యేనా.?

- బీఆర్ఎస్ పాలనలో ఉద్యమకారులకు అన్ని దారులు మూసుకు పోయాయా.?
- ఉద్యమకారులను కనుమరుగు చేసి ఉద్యమ చరిత్రను చెరిపేసే కుట్రనా.?
- వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఉద్యమ కారుల సెగ తాకనుందా.?
- తాము గెలవకున్నను బీఅర్ఎస్ గెలుపును దెబ్బదీసేందుకు పోటీలో ఉంటరా.?
- డబ్బు, గెలుపు, అధికారంమే నా.?
- బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా నేడే మాపో విదుదలంటా.?
- టికెట్ రాని పక్షంలో పార్టీకి చాలా మంది రాంరాం పలకనున్నారా.?
- ఈసారి బుజ్జగింపుల కూడా కరువేనా.?
- ఉద్యమకారులకు ఎపుడు మోసమేనా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో ఉద్యమకారుల పాత్ర అద్వితీయమని, తమ ప్రాణాలను సైతం లెక్క చేయక ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో ముందు నడిచిన వారికి నేడు దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని విచారం వ్యక్తమౌతుంది . ఉద్యమ పార్టీగా ప్రాణం పోసుకున్న తెలంగాణ రాష్ట్ర సమితి (టిఅర్ఎస్) అధికారం అందిపుచ్చుకొని భారత రాష్ట్ర సమితిగా మారి ఉద్యమకారుల అవకాశాలను పూర్తిగా పాతరేసింది. ఉద్యమ సమయంలో పోరాడిన ఒక్కోక్కరిని దూరం పెడుతు తెలంగాణ ద్రోహులను అందలం ఎక్కించి, తెలంగాణ ఉద్యమ చరిత్రను చెరిపేసే కుట్ర కు తెరలేపారని పలువురు ఉద్యమకారులు విమర్శించారు. దీనిలో భాగమే టీఅర్ఎస్ పార్టీలో మిగిలిన ఆ కొద్ది మంది ఉద్యమ నేతలకు వచ్చే ఎన్నికల్లో నిర్మొహమాటంగా టికెట్లు నిరాకరించారని ఆగ్రహం వ్యక్తం చేసారు. నేడో మాపో కేసీఅర్ తో విడుదలకు సిద్దంగా ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో ఇప్పటి వరకు 35-50 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను మారుస్తారన్న ప్రచారం జరిగుతుంది. కానీ ఆ సంఖ్య తగ్గించి పదికి అటు ఇటుగా సిటింగ్ ఎమ్మెల్యేలను మార్చాలన్న ఉద్దేశంలో కేసీఆర్ ఉన్నారని వార్తలు వినిపిస్తున్నాయి. మార్పులు ఉండే నియోజకవర్గాలలో టికెట్ దక్కేఅభ్యర్థులను పని చేసుకోవాలని స్వయంగా కేసీఆరే చెప్పడమే కాక టికెట్ నిరాకరించే అభ్యర్థులకు ఆ విషయాన్ని చెప్పడం లేదని సమాచారం. అయితే ఆధిక సంఖ్యలో సిటింగులను మారుస్తారనుకున్నప్పటికీ వారి నుంచి పార్టీ అధిష్ఠానంపై తీవ్ర ఒత్తిళ్లు వస్తున్నాయి. దాంతో కెసిఆర్ వెనుకడుగు వేసినట్లు ఆ సంఖ్య బాగా తగ్గినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.
ఇక పార్టీలో మొదటి నుంచి ఉన్న ఉద్యమకారులకు ఎప్పటిలాగే మళ్లీ బీఆర్ఎస్ అధిష్ఠానం మొండిచేయి చూపుతోంది. వారికి టికెట్లు ఇవ్వడం లేదన్న సంకేతాలను ఇప్పటికే పంపింది. దీంతో ఉద్యమకారులు తీవ్ర నైరాశ్యంలోకి వెళ్లిపోగా కొందరు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిసింది. దీంతో ఈసారి కూడా పార్టీ టికెట్ రాదన్న నిర్ణయానికి వచ్చి తమ దారి తాము వెతుక్కోవాలన్న అభిప్రాయానికి వచ్చేశారని సమాచారం. 2014 ఎన్నికల్లో టీఆర్ఎస్ తరపున ఉద్యమకారులకు ఎన్నికల్లో పోటీ చేయడానికి చెప్పుకోదగ్గ అవకాశాలు వచ్చాయి. కాని వారిలో చాలా మంది ఓడిపోయారు. తర్వాత బంగారు తెలంగాణ పేరుతో టీడీపీ, కాంగ్రెస్ ల నుంచి ఎమ్మెల్యేలు వచ్చి టీఆర్ఎస్ లో చేరడంతో మొదటి నుంచీ ఉన్న ఉద్యమకారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కార్పొరేషన్ పదవులు, ఎమ్మెల్సీ పదవులు ఇస్తారను కుంటే ఆశలు ఆవిర్లుగా మారాయి. ఇతర పార్టీల నుంచి వచ్చిన ఎమ్మెల్యేలు టీఆర్ఎస్లో అధికారాన్ని అనుభవిస్తుంటే పంటి బిగువున భరిస్తు వచ్చారు. 2018 ఎన్నికల సందర్భంగా ఇతర పార్టీల నుంచి వచ్చిన సిట్టింగ్ ఎమ్మెల్యేలకు మళ్లీ టికెట్లు ఇచ్చే క్రమంలో కేసీఆర్ మరోసారి ఉద్యమకారులకు మొండి చేయిచూపారు. అయితే ఊరట కలిగించే విషయం ఏమిటంటే వారిని పిలిచి బుజ్జగించారు. ఎమ్మెల్సీలో కార్పొరేషన్ పదవులు ఇస్తామన్నారు. దాంతో గత శాసనసభ ఎన్నికల్లో ఉద్యమ తెలంగాణ నేతలు చల్లబడి పార్టీకే సహకరించారు. కాని ఈ ఐదేళ్లలో వారికి ఎలాంటి పదవులు దక్కలేదు. ఎమ్మెల్యేల పనితీరు బాగలేని చోట తమకు అవకాశాలు దక్కుతాయని ఆశపడ్డారు. కాని అందులోను ఈ ఉద్యమ బ్యాచ్కు అవకాశం ఇవ్వకూడదని అధిష్ఠానం నిర్ణయం తీసుకోవడంతో నీరుగారి పోయారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన మోతే శోభన్ రెడ్డి, నల్గొండ జిల్లాకు చెందిన చాడ కిషన్ రెడ్డి, వేముల వీరేశం, ఖమ్మం జిల్లాకు చెందిన బొమ్మెర రామ్మూర్తితో పాటు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్రెడ్డి, ఎల్బీనగర్ నుంచి పోటీ చేసి ఓడిపోయిన రామ్మోహన్ గౌడ్, ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన కేఎస్ రత్నం, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లోకి వచ్చిన క్యామ మల్లేశంతో పాటు చాలామంది సీనియర్ నేతలు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. వీరిలో కొందరు టికెట్ రాకుంటే టీఆర్ఎస్ ను వీడి అవకాశం వస్తే ఇతర పార్టీల నుంచి పోటీ చేయాలని భావిస్తు తాము గెలవకున్నా అధికార పార్టీ గెలుపు అవకాశాలను దెబ్బ తీయాలన్న నిర్ణయానికి వచ్చారు. ఇప్పటికే సన్నిహితులు, శ్రేయోభిలాషులతో మంతనాలు జరిపారు. ఈసారి బీఆర్ఎస్ అధిష్ఠానంతో తాడోపేడో తేల్చు కోవాలనుకుంటున్నారు

## అభ్యర్థులు మారే సిట్టింగ్ స్థానాలివేనా.?

ఎమ్మెల్యేల పనితీరు, ప్రజల అసంతృప్తి, సర్వే ఫలితాల ఆధారంగా టికెట్లు అన్న కేసీఅర్ 35-50 స్థానాలలో అభ్యర్థుల మార్పుకు రంగం సిద్దం చేయగా అసమ్మతి జ్వాలలు ఉవ్వెత్తున ఎగిసి పడే సూచనలతో వెనక్కి తగ్గి ఆ సంఖ్యను పది స్థానాలకు పరిమితం చేసినట్లు సమాచారం. ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని స్టేషన్ ఘన్పూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్యకు మళ్లీ టికెట్ ఇవ్వకూడదని
పార్టీ అధిష్ఠానం ఒక నిర్ణయానికి వచ్చింది. అక్కడి నుంచి కడియం శ్రీహరిని బరిలోకి దింపనుంది. అలాగే జనగాం, ఉప్పల్, సికింద్రాబాద్, ఖానాపూర్, వేములవాడ, వైరా, నాగార్జునసాగర్, రామగుండం, కల్వకుర్తి సిట్టింగ్ ఎమ్మెల్యేలకు కూడా టికెట్లు ఇవ్వడం కష్టమేనన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక పార్టీలో మొదట్నుంచి ఉండి, మళ్లీ సిట్టింగ్లకే టికెట్ ఇస్తామన్న అధిష్ఠానం సంకేతాలతో ఆశావాహులంతా డీలా పడిపోయారు.

అధిష్ఠానం పెద్దలను కలుసుకునేందుకు శత విధాలా ప్రయత్నిస్తున్నారు. త్వరలో విడుదల కానున్న అభ్యర్థుల మొదటి జాబితా నేపథ్యంలో మంత్రి కేటీఆర్ కలిసి తమ గోడు వెళ్ళబోసుకుందామంటే ఆయన కూడా అందుబాటులో లేకుండా అమెరికాకు వెళ్లిపోతున్నారు. ఇక కేసీఆర్ను కలవడం అసంభవమని ఓ సీనియర్ నాయకుడు అసహనం వ్యక్తం చేసారు.

## ద్యమకారులు అంటే అసలు లెక్కనే లేదా.?

టికెట్ ఇస్తామని చెప్పి దానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో పని చేసుకోమన్న అధిష్ఠానం చివరి నిమిషంలో ముఖం చాటేయడంతో ఆశావాహులు మండి పడుతున్నారు.

రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వారికి ఈసారి టికెట్ ఇవ్వకుండా ఉద్యమకారులకు, సీనియర్లకు ఇవ్వాలని పార్టీ పెద్దలు తమను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే గత ఎన్నికల సమయంలో టికెట్లు ఇవ్వని వారిని పిలిచి, మాట్లాడి బుజ్జగించారని, ఈసారి కనీసం అది కూడా లేదని వారిని లెక్కనే చేయడం లేదంటున్నారు. ఈ ఎన్నికలతో బీఆర్ఎస్ పార్టీలో ఉద్యమ నాయకులు పూర్తిగా కనుమరుగై పోతారని మొదటి నుంచి పార్టీకి సేవలందించిన మరో సీనియర్ నాయకుడు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి కేసీఆర్కు పాత బ్యాచ్ విషయంలో ఎటువంటి సానుభూతి లేదని, నో సెంటిమెంట్, నో ఎమోషన్ అన్న ధోరణిలో ఉన్నారని, ఉద్యమ చరిత్ర సజీవంగా ఉంటే తన కీర్తికి భంగం కలిగే ప్రమాధం ఉందని ఈ కారణం చేతనే ఉద్యమకారులను కనుమరుగు చేసి ఉద్యమ చరిత్రను చెరిపేసే భాగమే తెలంగాణ ద్రోహులను అందలమెక్కిస్తున్నారని మరో కీలక నేత వ్యాఖ్యానించారు. సీఎం ధోరణి చూస్తుంటే డబ్బు, గెలుపు, అధికారం అన్న అంశాల చుట్టూనే తిరుగుతోందని మరో నేత వెల్లడించారు. బీఆర్ఎస్ లో అసలు పాత ముఖాలు లేకుండా చేసినను ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదని మరో ఉద్యమ నేత ఆందోళన వ్యక్తం చేశారు.టికెట్ రాని వారిని, ఉద్యమకారుల్ని కనీసం పిలిచి మాట్లాడాలని కూడా పార్టీ పెద్దలకు లేకుండా పోయిందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. వారికి టికెట్ ఇవ్వకున్నా అటువంటి వారిని కాపాడుకోవాలన్న ధోరణి కూడా పార్టీ అధిష్టానంలో ఏ మాత్రం కనిపించడం లేదని కొందరు సీనియర్ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడంతా బీఆర్ఎస్ లో పవర్ పాలిటిక్స్ నడుస్తున్నాయని, కష్టపడి పనిచేసే వారికి అసలు గుర్తింపు లేకుండా పోయిందని వ్యాఖ్యానిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో మొదటి నుండి

ఎవరెవరు పార్టీలో ఉన్నారు, వారికి ఇప్పటి వరకు ఏమైనా చేశామా.? అన్న విషయాలను జిల్లా మంత్రులు అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లాల్సి ఉండగా వారు తమకేం పట్టనట్లు ఉంటున్నారని తమకు కనీసం గౌరవం లేకుండా పోయిందని సీనియర్ నాయకులు వాపోతున్నారు.
ఇలాంటి పరిస్థితులు నెలకొనడంతో ఉద్యమకారులకు, అధిష్ఠానానికి మధ్య దూరం మరింత పెరిగిందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా ఈసారి కూడా ఉద్యమకారులకు అన్యాయమే జరుగుతుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.




# మంథని లో బీజేపీ పార్టీ గెలుపు తథ్యం.

- కార్యకర్తలు, నాయకులు మరింతగా కష్టపడి పనిచేయాలి .
- అస్సాం ఎమ్మెల్యే సుశాంత్



**మంథని (ప్రశ్న న్యూస్ )** పెద్ద పల్లి జిల్లా, మంథని. ప్రవాసి ఎమ్మెల్యే సంపర్క్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా మంథనికి విచ్చేసిన అస్సాం ఎమ్మెల్యే, తాత్కాలిక మంథని ఇంచార్జ్ సుశాంత్ కి స్వాగతం పలికి, శాలువాతో సన్మానించిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రావుల రాజేందర్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అనంతరం పార్టీ భారతీయ జనతా పార్టీ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమలో భారతీయ జనతా పార్టీ రానున్న రోజుల్లో తప్పకుండా తెలంగాణలో అధికారం చేపట్టబోతుంది అని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గంలో మంథని నియోజక వర్గానికి సునీల్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించడమే కాకుండా తప్పకుండా గెలిపించుకు తీరాలని సంకల్పంతో ఉన్నట్టుగా వారు తెలియపరిచారు స్థానికంగా ఉన్నటువంటి జడ్పీ చైర్మన్ అవినీతి చిట్టా స్థానిక ఎమ్మెల్యే అసమర్ధ పాలనను నిలదీయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్, కో కన్వీనర్, సీనియర్ నాయకులు మండల ఇన్చార్జులు, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పక్కకు ఒరిగిపోయిన 4 అంతస్తుల భవనం

- కూల్చడమే పరిష్కారమా.?
- 4 అంతస్తుల భవనం పక్కకు వాలిపోయింది
- పాతబస్తీలోని బహదూర్పురాలో ఘటన
- నిర్మాణాల్లో ఈ తప్పులు చేయొద్దు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నిర్మాణంలో ఉన్న ఓ నాలుగు అంతస్తుల భవనం పక్కకు ఒరిగింది. ఈ ఘటన ఇరుగుపొరుగు వారిని ఆందోళనకు గురిచేసింది. హైదరాబాద్ పాతబస్తీలోని బహదూర్పురా హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఈ ఘటన చోటు చేసుకుంది. భయాందోళనకు గురైన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు, కార్పొరేటర్, జీహెచ్ఎంసీ అధికారులు ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. చుట్టుపక్కల ఇళ్లు, అపార్ట్మెంట్లలో నివాసం ఉన్న వారిని ఖాళీ చేయించారు. భవనాన్ని కూల్చివేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. భవనం యజమాని రెండు ఫ్లోర్లకు మాత్రమే అనుమతి తీసుకొని, నాలుగు అంతస్తులు నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. మొదటి అంతస్తులో పగుళ్లను గుర్తించారు. భవనం ఏ క్షణంలోనైనా కూలిపోయే ప్రమాదం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో భవనాన్ని కూల్చి వేయాలని నిర్ణయించారు. ఇందుకోసం బెంగుళూరుకు చెందిన ఓ సంస్థ ప్రతినిధులతో సంప్రదింపులు కూడా జరిపినట్లు తెలుస్తోంది.

## భవన నిర్మాణాల్లో ఈ తప్పులు చేయొద్దు

పునాది బలంగా లేకుండా భారీ నిర్మాణాలు చేపడితే ఇలా వంగిపోయే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. నిర్మాణం చేపట్టే ముందు నేలను కూడా పరిశీలించుకోవాలని బలంగా లేకపోతే



గట్టిపడేలా చర్యలు తీసుకున్నాకే.. నిర్మాణాలు చేపట్టాలని సూచిస్తున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోయినా ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటాయని చెబుతున్నారు. నేల, పునాది బలంగా లేకపోతే ఎప్పటికైనా ప్రమాదమేనని పెద్ద ఎత్తున ఆస్తి నష్టంతోపాటు, ప్రాణ నష్టం కూడా సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణం కొనసాగిస్తున్న ఇంటి యజమానిపై బహదూర్పురా పోలీసులు కేసు నమోదు చేశారు పోలీసులు. ఒరిగిన భవనాన్ని కూల్చివేసేంత వరకు ఆ ప్రాంతంలోకి ఎవరినీ అనుమతించడం లేదు. గతంలో నగరంలోని చింతల్లోనూ ఇదే తరహా ఘటన చోటు చేసుకుంది. మూడంతస్తుల భవనం పక్కకు ఒరిగిపోయింది. భవనం ఎత్తు పెంచేందుకు హైడ్రాలిక్ జాక్లతో పైకి ఎత్తుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. పక్కనే ఉన్న మరో అపార్ట్మెంట్ పైకి ఆ భవనం వాలిపోయింది. ఆ సమయంలో ఆ అపార్ట్మెంట్లో చాలా మంది ఉన్నారు. వారంతా భయాందోళనలు గురయ్యారు. నాటి ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఆ భవనాన్ని జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేసి, యజమానిపై కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకున్నారు.



ప్రజాప్రశ్న



# తెలంగాణలోనే ధనిక బిచ్చగాళ్లు

అనుమతించదు. సగటున ఓ కుటుంబం రోజుకు రూ.4 వేల నుంచి రూ.7 వేలు సంపాదిస్తుంది. అని హైదరాబాద్ కమిషనర్ టాస్క్ ఫోర్స్ అధికారి ఒకరు తెలిపారు. ప్యారడైజ్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, కెబిఆర్ పార్క్, మాసబ్ ట్యాంక్, అబిడ్స్ రోడ్, ట్యాంక్ బండ్, కోటి మహిళా కళాశాల, చాంద్రాయణగుట్ట, మెహదీపట్నం వంటి రెమ్యునరేటివ్ జంక్షన్లకు ఈ ముఠాలకు ప్రాధాన్యత ఉంది. ఈ ప్రాంతాలు తమలో తాము విభజించుకున్నారు. ఎక్కడ వివాదాలు తలెత్తినా, పెద్దలు జోక్యం చేసుకుంటారు. సమూహాల మధ్య విభిన్న టైమింగ్ స్లాట్‌లు కూడా ఉన్నట్టు పోలీసులు గుర్తించారు.

### సంపాదన చూసి కొందరు

యాచకుల్లో కొన్ని కుటుంబాలు ఇతరులకు, చిరు వ్యాపారులకు రుణాలు ఇచ్చే స్థాయికి ఎదిగాయి. ఈ సంపాదన చూసిన కొందరు అసాంఘిక వ్యక్తులు మాఫియాను ఏర్పాటు చేసి శారీరకంగా వికలాంగులు, పిల్లలు, వృద్ధులు, స్త్రీలకు ఉపాధి కల్పించడం ప్రారంభించారు. ఒక్కొక్కరికి రోజుకు రూ.200 ఇస్తూ సెంటర్ అప్పగిస్తున్నారు. ఆహారం, వసతిని కూడా నిర్వాహకులు కల్పిస్తున్నారు.

### ధనిక బిచ్చగాళ్లు

ఇక ప్రపంచంలోని ధనవంతులైన బిచ్చగాళ్ల గురించి తెలుసుకుంటే షాక్ అవాల్సిందే. వీరికి ధనవంతులలాగే అన్ని సౌకర్యాలు ఉంటాయి. పెద్ద బ్యాంక్ బ్యాలెన్స్ కలిగి ఉంటారు. కానీ ఇప్పటికీ వీధుల్లో యాచిస్తూ ఉంటారు. ప్రపంచంలోనే అత్యంత ధనవుంతులైన బిచ్చగాళ్లలో టాప్ ప్లేస్‌లో ఉన్నాడు లండన్‌కు చెందిన సైమన్ రెట్. ఇతని మొత్తం ఆస్తి 5 లక్షల యూకే ఫౌండ్లు. లండన్‌లో పుట్నీ హై స్ట్రీట్‌లోని నాట్‌వెస్ట్ బ్యాంక్ వెలుపల చిరిగిపోయిన బట్టలు ధరించి యాచిస్తాడు. భారత్ లో అత్యంత ధనవంతుడైన బిచ్చగాడిగా ముంబైలోని భారత్ జైన్ ఉన్నారు. ప్రపంచంలో ఇతనిది రెండో స్థానం. భారత్ జైన్ నికర ఆస్తి రూ.2 కోట్లు. ఇతడు ఎక్కువగా ముంబైలోని పరేల్ ప్రాంతంలో యాచిస్తాడు. రోజుకు రూ.4 వేల నుంచి రూ.7 వేలు సంపాదిస్తున్న హైదరబాదీ బిచ్చగాళ్లు తర్వాతి స్థానంలో ఉన్నారు.

# అధిక అవినీతి ఫిర్యాదులు

చేసింది. అంటే దాదాపు 40 శాతం కేసులు ఈ ఒక్క హోం శాఖ పరిధిలోనే వచ్చాయని పేర్కొంది. ఇక ఆ తర్వాత స్థానాల్లో 10,850 అవినీతి ఫిర్యాదులతో రైల్వేలు ఉన్నాయి. ఇక మూడో స్థానంలో 8129 అవినీతి ఫిర్యాదులతో బ్యాంకులు ఉన్నట్లు కేంద్ర విజిలెన్స్ కమిషన్ గణాంకాలు వెల్లడించింది.

ఇక దేశ రాజధాని ఢిల్లీ ప్రాంతంలో ఉన్న ఉద్యోగులపై 7370 అవినీతి ఫిర్యాదులు వచ్చినట్లు సీవీసీ నివేదిక చెబుతోంది. ఇందులో ఎక్కువగా ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీలోనే ఉండగా ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్, ఢిల్లీ అర్బన్ ఆర్ట్ కమిషన్ వంటి విభాగాలు ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. మరోవైపు బొగ్గు మంత్రిత్వ శాఖలోని ఉద్యోగులపై 4304 అవినీతి ఫిర్యాదులు నమోదయ్యాయి. కార్మిక శాఖలో 4236, పెట్రోలియం శాఖ ఉద్యోగులపై 2617 ఫిర్యాదులు వచ్చినట్లు సీవీసీ నివేదిక పేర్కొంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్‌లో 2150, రక్షణశాఖలో 1619 ఫిర్యాదులు అందినట్లు కేంద్ర విజిలెన్స్ కమిషన్ వెల్లడించింది.

# బీఆర్ఎస్, బీజేపీ అభివక్త కవలలు

స్వాతంత్ర్యం కోసం పోరాడింది కాంగ్రెస్. కానీ బ్రిటీష్ పాలకుల మాదిరి విభజించు పాలించు విధానాన్ని అమలు చేస్తున్న చరిత్ర బీజేపీది. అందుకు మణిపూర్ సంఘటనే నిదర్శనం. అసెంబ్లీలో మణిపూర్ అంశంపై బీఆర్ఎస్ కనీసం మాట్లాడలేదు అని విమర్శించారు. కానీ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన కాంగ్రెస్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు.

# మేం కాంగ్రెస్ లెక్క కాదు

రూపాయలు పెంచుతామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఎప్పుడైనా వాళ్లు పింఛను కనీసం వెయ్యి రూపాయలు ఇద్దామని ఆలోచన చేశారా.? కాంగ్రెస్ పాలిస్తున్న రాష్ట్రాల్లో రూ. 4 వేల పింఛను ఇస్తున్నారా? కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రానికో విధానం ఉంటుందా.? ఎన్నికలు రాగానే కొత్త బిచ్చగాళ్లు వచ్చి మాయమాటలు చెబుతారు. మోసపోతే గోసపడుతం. వాళ్లలెక్క మేం మాటలు మస్తు చెప్పొచ్చు. మేం కూడా పింఛన్లు తప్పకుండా పెంచుతాం. ఎంత పెంచుతామో తొందర్లోనే చెబుతా' అని కేసీఆర్ అన్నారు.

'ఒక పార్టీ నాయకుడు మోటార్లకు మీటర్లు పెట్టాలంటాడు. మరో పార్టీ నాయకుడేమో 3 గంటల కరెంటు చాలంటాడు. మళ్లీ మునుపటి రోజులు రావాలా? బావుల కాడికి పోయి రైతులు పాము కాటుకు, ప్రమాదాలకు బలవ్వాలా? ట్రాన్స్‌ఫామ్ పాడైతే ఎంత గోస ఉంటుండె? తియ్యి 3 వేల రూపాయలు అంటూ ఒక్కొక్క రైతు చందాలు వేసుకొని బాగు చేసుకునేవాళ్లు. ఇప్పుడు ఆ పరిస్థితి ఉందా? ఎంత కరెంట్ వాడుతున్నరు? ఎన్ని మోటార్లు పెట్టుకున్నరు అని అడిగిటోడు ఉన్నడా?' అని కేసీఆర్ అన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కర్ణాటకలో అప్పుడే విద్యుత్ కోతలు మొదలయ్యాయని కేసీఆర్ విమర్శించారు. బెంగళూరులోనే కరెంట్ పోతోందన్నారు. ఇవాళ తెలంగాణలో ఆ పరిస్థితి లేదన్నారు. 'ఒకప్పుడు తుంగతుర్తి, సూర్యాపేట ఎట్లుండె? పాలమూరులోనైతే ఎంత గోసపడ్డం. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఇప్పుడు ఈ ప్రాంతమంతా పచ్చగా మారింది. వలసలు పోయినోళ్లంతా తిరిగొచ్చారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రైతు దేశానికే గర్వకారణం అవుతాడు' అని కేసీఆర్ చెప్పారు.

# వడ్లను తరలించేందుకు లారీలు సరిపోతలేవు

ప్రస్తుతం తెలంగాణలో పండే వడ్లను తరలించేందుకు లారీలే సరిపోవట్లేదని కేసీఆర్ చెప్పారు. ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్‌ను దాటేశామని చెప్పారు. ఈ సీజన్‌లో 3 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేశామని తెలిపారు. పాలమూరు – రంగారెడ్డి, ఖమ్మంలో సీతారామ ప్రాజెక్టులు పూర్తైతే రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి 4 కోట్ల టన్నులను దాటుతుందని కేసీఆర్ చెప్పారు. 'వడ్లను అగ్గ్రాసు పాడి అమ్ముతున్నం. ప్రభుత్వానికి నష్టం కూడా వస్తోందని అధికారులు చెబుతున్నారు. పోతేపోని రైతుల పేరు మీద ఓ 1000 కోట్లు.

రైతులకు దిష్టితీసినం అనుకుంటం' అని కేసీఆర్ అన్నారు. 'ధరణి పోర్టల్ కారణంగా ధాన్యం అమ్మిన డబ్బులు నేరుగా రైతుల అకౌంట్లలో పడుతున్నాయి. రైతు బంధు, రైతు బీమా సొమ్ములు జమ అవుతున్నాయి. భూముల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ తేలికైంది. ఎవరినో బతిలాడుకునే పరిస్థితిని తరిమికొట్టాం. భూమిపై రైతుకే అధికారం ఇచ్చాం. ఒక్కసారి ధరణిలో భూమి నమోదైతే మార్చే మొనగాడు ఉన్నాడా?' అని కేసీఆర్ ప్రశ్నించారు.'నాకంటే ఎత్తు, దొడ్డు ఉన్నోళ్లు చాలా మంది ముఖ్యమంత్రులుగా పనిచేశారు. ఈ జిల్లా (నల్గొండ) నుంచి మంత్రులుగా పనిచేసిన వారున్నారు. ఎన్నడైనా సూర్యాపేటను అభివృద్ధి చేయాలనే ఆలోచన చేశారా? సూర్యాపేట, భువనగిరి, నల్గొండలో మెడికల్ కాలేజీలు పెట్టాలని ఎప్పుడైనా అనుకున్నారా? ఒకప్పుడు సూర్యాపేట ఎట్లా ఉంది.. ఇప్పుడు ఎట్లా ఉంది రోడ్లు, కళాభవన్‌తో..' అని కేసీఆర్ అన్నారు. 'హైదరాబాద్‌ను కూడా విశ్వనగరంగా తీర్చిదిద్దుతున్నాం.

ఎన్నో పనులు చేసుకున్నం. ఇంకా చేయాల్సినవి చాలా ఉన్నాయి' అని కేసీఆర్ చెప్పారు. సూర్యాపేట జిల్లాలో ప్రతి గ్రామ పంచాయతీకి రూ.10 లక్షలు, జిల్లాలోని 4 మున్సిపాలిటీలకు రూ. 25 కోట్లు, సూర్యాపేట మున్సిపాలిటీకి రూ.50 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. 'మంత్రి జగదీష్ రెడ్డి హుషారున్నడు. చెప్పినట్లే సూర్యాపేట జిల్లా చేసినం, కాళేశ్వరం జలాలను తీసుకొచ్చాం. ఇంకేం లేవు అని చెప్పిండు. ఇక్కడికి వచ్చాక ఇది కావాలె, అది కావాలె అని చెప్తుండు. దొడ్లెకొచ్చిన గోద పెండ పెట్టదా ఇక అవి కూడా చేసుకుందాం' అంటూ సభలో నవ్వులు పూయించారు కేసీఆర్.

# రష్యా ప్రయోగం విఫలం

గుర్తించింది.దాదాపు 47 ఏళ్ల తర్వాత జాబిల్లిపై పరిశోధనల కోసం లూనా%--%25ను రష్యా చేపట్టింది. చంద్రయాన్%--%3ని ఇస్రో ప్రయోగించిన కొన్ని రోజుల తర్వాత లూనా%--%25ను రష్యా ప్రయోగించింది. చంద్రుడి దక్షిణ ధృవంపై చంద్రయాన్%--%3 కంటే ముందే దిగేలా ఈ ప్రాజెక్టు చేపట్టింది.

ల్యాండర్ 21న దక్షిణ ధ్రువంపై దిగేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో ల్యాండింగ్‌కు ముందు 'ప్రీ ల్యాండింగ్ ఆర్బిట్'కు చేరేందుకు సంబంధించిన ప్రక్రియను చేపట్టింది. ఆ సమయంలో అంతరిక్ష నౌకలోని ఆటోమేటిక్ స్టేషన్‌లో అత్యవసర పరిస్థితి తలెత్తినట్లు రాస్‌కాస్మోస్ గుర్తించింది. అప్పటికే వ్యోమనౌకతో సంబంధాలు తెగిపోయినట్లు వెల్లడించింది.

# పాడేరు ఘాట్ రోడ్డులో బస్సు ప్రమాదం

వద్ద ఆర్టీసీ బస్సు ఒక్కసారిగా అదుపుతప్పి పల్టీలు కొడుతూ 50 అడుగుల లోయలోకి దూసుకెళ్లడంతో ప్రమాదం జరిగింది. బస్సులో మొత్తం 45 మంది వరకు ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ప్రమాదం జరిగింది ఘాట్ రోడ్డులో, అందులోనూ లోయలో కావడంతో గాయపడిన వారికి సహాయం చేసేందుకు, వారిని కాపాడేందుకు కొంచెం కష్టపడాల్సి వచ్చింది. స్థానికుల సహాయంతో గాయపడ్డ వారు రోడ్డు మీదకి చేరుకున్నారు. గాయపడిన వారిలో ఆర్టీసీ బస్సు నడుపుతున్న డ్రైవర్ ఉన్నారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం మరో ఆర్టీసీ బస్సులో క్షతగాత్రులను పాడేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన చోట సెల్ ఫోన్ సిగ్నల్స్ లేకపోవడం ప్రయాణికులను మరిన్ని ఇబ్బందులకు గురిచేసింది. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి సీరియస్ గా ఉంది. అయితే మృతుల కుటుంబాలు, క్షతగాత్రులకు ఏపీ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు ప్రకటించగా తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రులకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఇక స్వల్పంగా గాయపడ్డవారికి రూ.లక్ష చొప్పున ప్రకటించింది.

# 2024 ఎన్నికల్లో క్లీన్ స్వీప్ కు ఇదే సంకేతం

స్థానం జనసేన మద్దతుదారుకు దక్కింది. మొత్తం 1062 వార్డుల్లో 63 స్థానాల్లో ఎన్నికలు జరగలేదు. ఎన్నికలు జరిగిన 243 వార్డుల్లో 149 వైసీపీ, 90 టీడీపీ, 4 జనసేన మద్దతుదారులు దక్కించుకున్నారు. మొత్తంగా ఏకగ్రీవాలతో కలిపి 810 చోట్ల వైసీపీ మద్దతుదారులు, 182 వార్డుల్లో టీడీపీ మద్దతుదారులు, 7 వార్డుల్లో జనసేన సపోర్టర్స్ గెలుపొందారు. చిత్తూరు జిల్లాలోని కుప్పం నియోజకవర్గంలో ఆరు వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. అందులో అయిదుగురు వైసీపీ మద్దతుదారులు విజయ దుందుభి మోగించారు. చంద్రబాబు ఇల్లు కట్టుకుంటున్న వార్డులో కూడా వైసీపీ మద్దతుదారు గెలుపొందారు. ఒక్క స్థానంలో మాత్రమే టీడీపీ మద్దతుదారు విజయం సాధించారు. అయితే, ఫలితాలు తమకు అనుకూలంగా ఉన్నాయని టీడీపీ ప్రచారం చేస్తోంది. ఈ ఫలితాల పైన వైసీపీ పార్లమెంటరీ పార్టీ నేత విజయ సాయిరెడ్డి ట్వీట్ చేసారు. అందులో కీలక వ్యాఖ్యలు చేసారు. సాయిరెడ్డి తన ట్వీట్ లో "ఎన్నిక ఏదైనా ఫ్యాన్ గాలిదే ప్రభంజనం. సర్పంచ్, ఉప సర్పంచ్ ఎన్నికల్లో 85 శాతానికి పైగా వైసీపీ కైవసం. కుప్పంలో ఆరు వార్డు స్థానాలకుగాను ఐదు వశం. 2024 ఎన్నికల్లో క్లీన్ స్వీప్ కు ఇదే సంకేతం" అంటూ విశ్లేషించారు.

ఇదే సమయంలో తాజాగా టీడీపీ అధినేత చంద్రబాబు విశాఖ కేంద్రంగా విజన్ –2047 పేరుతో ఒక డాక్యుమెంట్ విడుదల చేసారు. దీని పైన సాయిరెడ్డి స్పందించారు. కేంద్రం విడుదల చేసిన నివేదికనే చంద్రబాబు కాపీ కొట్టారని ఆరోపించారు. ఈ మేరకు ట్వీట్ చేసిన సాయిరెడ్డి "విజన్ 2047 అనేది చంద్రబాబు గారి సొంత బ్రాండింగ్ ఏమీ కాదు. ఏడాది క్రితమే నీతి ఆయోగ్ 'వికసిత భారత్–2047' ప్రణాళికను విడుదల చేసింది. 2047 నాటికల్లా అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అగ్రస్థానంలో ఉంటుందని అందులో పేర్కొంది. దానినే బాబు గారు కాపీ కొట్టి దేశానికి, రాష్ట్రానికి తాను దిశా నిర్దేశం చేస్తున్నట్టు బిల్డప్పులు ఇస్తున్నారు" అంటూ వివరించారు. ఇప్పుడు సాయిరెడ్డి ట్వీట్ల పైన టీడీపీ ఎలా స్పందిస్తుందో చూడాలి.

# అంబాసిడర్ కారుని ఆటోమేటిక్ కారుగా మార్చిన నైపుణ్యం ఆటోనగర్ కార్మికులది

ప్రతినిధులు, ఆటోనగర్ కార్మికులతో సమావేశమయ్యారు.

### చైతన్యరథం తయారైంది ఇక్కడే

ఆటోనగర్ కి గొప్ప చరిత్ర ఉంది. మేము అంబాసిడర్ కొన్నప్పుడు ఆటో నగర్ లోనే అప్ గ్రేడ్ చేయించాం. అంబాసిడర్ కారు ని ఆటోమేటిక్ కారు గా మార్చిన నైపుణ్యం ఆటోనగర్ కార్మికులది. ఆటోనగర్ లో ఎంతో మంది నైపుణ్యం ఉన్న కార్మికులు ఉన్నారు. చైతన్య రథం తయారు చేసిన ఆటో నగర్ ని నేను మర్చిపోను. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆటో నగర్ లను అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటా. మీకు కావాల్సిన పాలసీలు ఇస్తాం. రిటర్న్ గిఫ్ట్ గా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించండి.

### ఆటోనగర్ భూములు కొట్టేసేందుకు జగన్ అండ్ కో ప్లాన్

ఆటో నగర్ లని ప్రైవేట్ పరం చేసి భూములు కొట్టేయాలని జగన్, వైసీపీ నాయకులు ఏకంగా జీవో తీసుకువచ్చారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆటో నగర్లు, ట్రాన్స్ పోర్ట్ రంగం పై ఆధారపడిన వారిని, కార్మికులను ఆదుకోవడానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం. కార్పొరేషన్లు బలోపేతం చేసి వాహనాలు కొనుగోలు చెయ్యడానికి సహకారం అందిస్తాం. జగన్ పాలనలో పెట్రోల్, డీజిల్ ధరల్లో ఏపీ దేశంలోనే నెంబర్ వన్ గా మారింది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్రోల్, డీజిల్ పై పన్ను తగ్గిస్తాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్త రోడ్లు వేస్తాం. జగన్ పాలనలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉన్నాయి. దీనివల్ల కూడా ట్రాన్స్ పోర్ట్ రంగం పై విపరీతమైన భారం పడుతుంది. కనీసం రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చే దిక్కు లేదు. జగన్ ఐదేళ్ల పాలనలో రూ.12 లక్షల కోట్లు అప్పు చెయ్యబోతున్నాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ ఛార్జీలు కూడా తగ్గిస్తాం. ఆటో నగర్ ల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తాం. అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తాం. విజయవాడలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేస్తాం. ఆటో నగర్ లలో సగం భూమి కొట్టేయాలని జగన్ తెచ్చిన జీవోలు మొత్తం రద్దు చేస్తాం. టెక్నాలజీ చాలా వేగంగా మారిపోతోంది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మెకానిక్ లకు నైపుణ్య శిక్షణ ఇప్పిస్తాం. అవసరమైన పనిముట్లు కొనుగోలు చేసేందుకు సహకారం అందిస్తాం. నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం.

### కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం

కరోనా సమయంలో పనులు లేక ఆటో నగర్ లో కార్మికులు, యజమానులు ఇబ్బంది పడ్డారు, జగనోరాలవల్ల ఆటోనగర్ లే మాయమయ్యే పరిస్థితి వచ్చింది. జగన్ ది దరిద్ర పాదం. ఆయన అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాలు దెబ్బతిన్నాయి. టీడీపీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే పన్నులు తగ్గించి ఇతర రాష్ట్రాలతో మన ట్రాన్స్ పోర్ట్ రంగం పోటీ పడే విధంగా చేస్తాం. అన్ని రాష్ట్రాల కంటే కనీసం రూపాయి తక్కువ పన్ను ఉండేలా చేస్తాం. ఆటో నగర్, ట్రాన్స్ పోర్ట్ రంగంపై ఆధారపడిన కార్మికులు ఇన్స్యూరెన్స్, ఆరోగ్య భద్రత కోసం చర్యలు తీసుకుంటాం.

### జగన్ పాలనలో రవాణా రంగ కుదేల్

కరోనా కంటే జగనోరా వైరస్ ప్రమాదకరం. కరోనాకి వ్యాక్సిన్ వచ్చింది జగనోరా వైరస్ కి కూడా త్వరలోనే వ్యాక్సిన్ వస్తుంది. జగన్ పాలన లో ట్రాన్స్ పోర్ట్ రంగం కుదేలు అయ్యింది. వివిధరకాల పేర్లతో పన్నులు విపరీతంగా పెంచేసి ట్రాన్స్ పోర్ట్ రంగాన్ని తీవ్రంగా దెబ్బతీశాడు. గ్రీన్ ట్యాక్స్, ఓవర్ హైట్, ఓవర్ లోడ్, క్వార్టర్లీ ట్యాక్స్ పేరుతో జగన్ ట్రాన్స్ పోర్ట్ రంగంపై ఆధారపడి ఉన్న వారిని వేధిస్తున్నాడు. జగనోరా వైరస్ కి వ్యాక్సిన్ ఓటు ఓటు హక్కు వినియోగించుకోండి. జగన్ పాలనలో పరిశ్రమలు అన్ని ఇతర రాష్ట్రాలకు తరలి పోతున్నాయి. పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తే రవాణా రంగం కూడా బాగుపడుతుంది.

# షర్మిల అరెస్ట్

స్వాతంత్ర్యం వచ్చినట్లు అని గాంధీజీ అన్నారని గుర్తు చేశారు. ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయంటే మనకు స్వాతంత్ర్యం వచ్చినట్లా.? రానట్టా.? అని ప్రశ్నించారు.రక్షణగా ఉండాల్సిన పోలీసులు ఈ దారుణానికి పాల్పడితే స్వాతంత్ర్యాన్ని గౌరవించినట్లా? అని షర్మిల మండిపడ్డారు. బాధితురాలికి 120 గజాల స్థలం ఇస్తామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి చెప్పారట.. కానీ, ఆ విషయం బహిరంగంగా ఎందుకు చెప్పలేదని షర్మిల ప్రశ్నించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటున్న పోలీసులు మహిళపై ఇంత దారుణమైన దాడికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోకపోవడం దేనికి సంకేతమన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా ఒక మహిళపై థర్డ్ డిగ్రీ ఎలా ప్రయోగించారని షర్మిల ప్రశ్నించారు. బాధితురాలికి వెంటనే రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కాగా, షర్మిల ధర్నా కారణంగా ట్రాఫిక్ జామ్ కావడంతో వైఎస్ షర్మిలతోపాటు పలువురు కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆ తర్వాత లోటస్ పాండ్‌లోని ఆమె నివాసానికి తీసుకెళ్లారు.'గిరిజన మహిళపై ఈ అరాచకానికి పాల్పడిన ఎస్ఐ రవికుమార్, కానిస్టేబుల్ పై చర్యలు ఎందుకు తీసుకోలేదు.? బాధిత మహిళ పై దాడి చేసిన వారిని కాకుండా ఎవరో ఇద్దరు కానిస్టేబుళ్లని ఎందుకు సస్పెండ్ చేశారు? అసలు ఒక మహిళను ఇంత దారుణంగా కొట్టే హక్కు మీకు ఎక్కడిది? గిరిజన మహిళ లక్ష్మికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మేం చేపట్టిన ధర్నాను అడ్డుకోవడం సిగ్గుమాలిన చర్య' అని షర్మిల ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు.

కేసీఆర్ కు పరిపాలన చేతకాలేదు కానీ మమ్మల్ని అరెస్ట్ చేయడం చేతనైంది. పోలీస్ డిపార్ట్మెంట్, ప్రభుత్వం ఈ మహిళకు ఎలా న్యాయం చేస్తారో సమాధానం చెప్పాలి. తక్షణమే నిందితుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి, బాధిత మహిళకు రూ.25 లక్షల నష్టపరిహారం మరియు 120 గజాల భూమి ఇస్తామని హామీ ఇస్తూ బహిరంగంగా ప్రభుత్వం తరపున హామీ ఇవ్వాలని వైయస్ఆర్ తెలంగాణ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ గిరిజన మహిళకు న్యాయం చేయకపోతే ప్రజలే కేసీఆర్ కు తగిన గుణపాఠం చెప్తారని షర్మిల హెచ్చరించారు.

# ప్రభుత్వ ఆర్ అండ్ బి ఆఫీస్ లో చెట్లను నరుకుతున్న బయటి వ్యక్తులు



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ అండ్ బి ఆఫీస్ చెట్లను బయటి వ్యక్తులు నరికి విలువైన కలపను అమ్ముకునే ప్రయత్నం చేస్తున్నారు ఆర్ అండ్ బి ఆఫీసుకు చెందాల్సిన కలపను బయటి వ్యక్తుల పరం అవుతున్నది దీనిపై ప్రజా ప్రశ్న రిపోర్టరు ఆర్ అండ్ బి అధికారులను వివరణ కోరగా మేమే చెట్లను కొట్టుకొమ్మని పర్మిషన్ ఇచ్చామని నిర్లక్ష్యంగా వ్యవహరించారు పై అధికారులు స్పందించి దీనిపై విచారణ చేసి విలువైన కల్పన స్వాధీనం చేసుకోవాలని పలువురు ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు

# ఓటమి భయం తోనే బి ఆర్ఎస్ నాయకుల చిల్లర విమర్శలు

**– యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ ఇంఛార్జి బండ.కిశోర్ రెడ్డి**



**మంథని( ప్రశ్న న్యూస్ )** బి ఆర్ఎస్ నాయకులకు ఓటమి బయం పట్టుకుందని అందుకే శ్రీధర్ బాబు మిద ఎదో ఒకటి విమర్శ చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఒక ఆన్లైన్ పేపర్ ద్వారా సోషల్ మీడియా లో ఇష్టం వచ్చినట్లు రాసుకుని పెడుతున్నారని,ఇవన్నీ ప్రజలు నమ్మరని, వీరికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారు అని అన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు ఎన్ని చిల్లర వేషాలు వేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, సొంత పార్టీ నాయకులే పుట్ట మధుకు టికెట్ ఇవ్వవద్దని పోరాటం చేస్తున్నారని,మధు కి ఒక సారి ఎమ్మెల్యే గా అవకాశం ఇస్తే చేసింది ఏమి లేదని, ఒక్క కళాశాల కూడా తెచ్చిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు.మంథని నియోజక వర్గము అభివృద్ధి శ్రీధర్ బాబు తోనే సాధ్యమని ఈ సందర్భంగా అన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు చిల్లర విమర్శలు మానుకోవాలని లేకుంటే ప్రజలే వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెపుతారని అన్నారు.

# నో పార్కింగ్ ప్లేస్‌లో జడ్జి కుమారుడి కారు.. చెంపపై కొడతానంటూ పోలీసులకు బెదిరింపు

లక్నో: ఒక జడ్జి కుమారుడు నో పార్కింగ్ ప్లేస్‌లో కారు నిలిపాడు. ట్రాఫిక్ పోలీసులు దీనిని నిలదీయగా చెంపపై కొడతానంటూ వారిని బెదరించారు . అయితే ఒత్తిడికి లొంగని ట్రాఫిక్ పోలీసులు ఆ కారును అక్కడి నుంచి లాక్కెళ్లారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఈ సంఘటన జరిగింది. జిల్లా జడ్జీ కుమారుడు శనివారం హజ్రత్‌గంజ్ ప్రాంతంలోని నో పార్కింగ్ జోన్‌లో కారు పార్క్ చేశాడు. అయితే నో పార్కింగ్ జోన్లలో వాహనాలు నిలుపడంపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఈ నేపథ్యంలో ఒక కారు నో పార్కింగ్ ప్రాంతంలో ఉండటాన్ని చూశారు. ఆ కారు యజమాని ఎవరంటూ మైక్‌లో ఎనౌన్స్ చేశారు. ఎవరూ రాకపోవడంతో ఆ కారును నో పార్కింగ్ జోన్ నుంచి పక్కకు లాక్కెల్లారు.కాగా, ఇంతలో జడ్జి కుమారుడు అక్కడకు వచ్చాడు. పార్కింగ్ చేసిన చోట తన కారు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ట్రాఫిక్ పోలీసులు తన కారును లాక్కెళ్లడంపై అరిచి గోల చేశాడు. తన కారును విడిచిపెట్టకపోతే వారికి బుద్ధి చెబుతానని, జైలుకు పంపుతానని, చెంపపై కొడతానంటూ బెదిరించాడు. మరోవైపు ట్రాఫిక్ పోలీసులు ఎంతకీ వెనక్కి తగ్గలేదు. దీంతో కొంత సేపటి తర్వాత ఆ జడ్జి కుమారుడు రూ.1,100 జరిమానా చెల్లించాడు. ఈ నేపథ్యంలో మీరట్ ప్రిన్సిపల్ జడ్జి పేరు మీద రిజిస్టర్ అయిన ఆ కారును రిలీజ్ చేశారు. కాగా, జడ్జి కుమారుడు ట్రాఫిక్ పోలీసులను బెదిరించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో అతడిపై చర్యలు చేపట్టాలని పలువురు నెటిజన్లు డిమాండ్ చేశారు.

# రైతు సంక్షేమం, ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై మెల్‌బోర్న్‌లో ఘనంగా కేసీఆర్ కృతజ్ఞత సభ

మెల్‌బోర్న్ : ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు సాహసోపేతంగా నిర్ణయాలు తీసుకుంటూ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నందుకుగాను బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ ఆస్ట్రేలియా శాఖ సీఎం కేసీఆర్ కృతజ్ఞత సభను ఘనంగా నిర్వహించింది. మెల్‌బోర్న్‌లో నిర్వహించిన సభకు బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ ఆస్ట్రేలియా శాఖ ఇన్‌చార్జి అనిల్ బైరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడారు. దేశంలో రైతును రాజు చేయాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ రైతుబంధు , రైతు రుణమాఫీ, రైతు బీమా లాంటి పథకాల్ని ప్రవేశపెట్టడమే కాకుండా ఆర్టీసీ ఉద్యోగుల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినందుకు కృతజ్ఞతగా సభను ఏర్పాటు చేశామని వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ రైతు సంక్షేమానికి నిరంతరం పాటు పడుతుందని వివరించారు. రాష్ట్రం ఏర్పడక ముందు, తరువాత తెలంగాణ అన్ని రంగాల్లో పరుగులు పెడుతుందని అన్నారు. ఐటీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో ఐటీ రంగం ఎంతగానో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు.అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలంటే వచ్చే ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలని కోరారు. పంజాబ్, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ లాంటి నాయకుడు దేశానికి ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ నాయకులు రమేష్ ముత్యాల మధు, పార్శ రవీందర్, చుక్క సత్యనారాయణ, గుండా మధు, పైల కార్తీక్, విద్యాసాగర్, రాయల సాయిరాం, సందీప్, అనిల్, వంశీ సురభి, కుల్విందర్ హర్మేందర్ సింగ్, దిలీప్ రెడ్డి, అవినాష్ , సంతోష్ రెడ్డి, తెలంగాణ సంఘ నాయకులు పుల్లారెడ్డి , రాజు వర్ధన్ రెడ్డి, దీపక్, కిరణ్, ప్రవీణ్ పలువురు పాల్గొన్నారు

# జీ 20 సదస్సుకు వాహనాల కొరత.. వెనక్కి ఇవ్వాలంటూ పోలీస్ అధికారులకు నోటీస్

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో త్వరలో జీ 20 సదస్సు జరుగనున్నది. ఈ నేపథ్యంలో భద్రతా ఏర్పాట్ల కోసం వాహనాల కొరత ఏర్పడింది. దీంతో పోలీస్ అధికారుల వద్ద ఉన్న అదనపు ప్రభుత్వ వాహనాలను వెనక్కి ఇవ్వాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీ పోలీస్ ప్రధాన కార్యాలయం ఇటీవల పోలీస్ వాహనాల అడిట్‌ను నిర్వహించింది. పోలీస్ ఉన్నతాధికారులు సుమారు 118 వాహనాలను అధికంగా వాడుతున్నారని తేలింది.

కాగా, ఇతర జిల్లాలకు కేటాయించిన ప్రభుత్వ వాహనాలను పలువురు పోలీస్ అధికారులు తమ ఇష్టానుసారంగా వినియోగిస్తున్నట్లు తెలిసింది. పోలీస్ ఉన్నతాధికారులు అనధికారికంగా వాడుతున్న వాహనాల్లో 58 మారుతీ సుజుకి ఎరిట్గా ఎస్‌యూవీలు, 26 సియాజ్ సెడాన్‌లు, 10 మహీంద్రా స్కార్పియో ఎస్‌యూవీలు, టయోటా ఇన్నోవాస్, టాటా సఫారీ, మహీంద్రా బొలెరో, మారుతీ డిజైర్, హ్యుందాయ్ వెర్నా, మారుతి ఎస్ఎక్స్4 ఉన్నాయి. మరోవైపు, పోలీస్ అధికారుల వద్ద ఉన్న ఈ అదనపు ప్రభుత్వ వాహనాలను వెంటనే తిరిగి ఇవ్వాలంటూ ఢిల్లీ పోలీస్ డిపార్ట్‌మెంట్ ఆదేశాలు జారీ చేసింది. దుర్వినియోగం చేస్తున్న ఈ వాహనాలను వెంటనే డిపార్ట్‌మెంట్‌కు అప్పగించాలని నోటీస్‌లో పేర్కొంది. అలాగే తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు ఈ వాహనాలకు పెట్రోల్ లేదా డీజిల్ సరఫరా ఉండబోదని ఆ లేఖలో స్పష్టం చేసింది.

## మధ్యప్రదేశ్‌లో అల్లర్లకు కాషాయ పార్టీ కుట్ర

**- దిగ్విజయ్ సింగ్**



భోపాల్ : మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు హరియాణాలోని నుహ్‌లో మాదిరిగా రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు బీజేపీ కుట్ర పన్నుతుందని మధ్యప్రదేశ్ మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ ఆరోపించారు. నుహ్‌లో మాదిరి మధ్యప్రదేశ్‌లోనూ అల్లర్లకు కాషాయ పార్టీ ప్రణాళిక రూపొందించిందని అన్నారు. ఎన్నికలకు ముందు రాజకీయ లబ్ధి కోసం బీజేపీ దిగజారుడు రాజకీయాలకు తెరలేపుతుందని దిగ్విజయ్ సింగ్ దుయ్యబట్టారు. ఎంపీ ఎన్నికలు మరికొన్ని నెలల్లో జరగనుండగా దిగ్విజయ్ వ్యాఖ్యలు రాజకీయంగా పెనుదుమారం రేపాయి. కాంగ్రెస్ నేత వ్యాఖ్యలను కాషాయ పార్టీ నేతలు తిప్పికొట్టారు. మరోవైపు ఏడాది చివరిలో జరగనున్న మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ అసెంబ్లీ ఎన్నికలకు పలువురు అభ్యర్ధులతో కూడిన తొలి జాబితాలను ఇటీవల ప్రకటించింది. మధ్యప్రదేశ్‌లో 39 మంది అభ్యర్ధులతో కాషాయ పార్టీ తన తొలి జాబితాను ప్రకటించింది. పార్టీ బలహీనంగా ఉన్న స్థానాల్లో వ్యూహాత్మకంగా అభ్యర్ధులను బీజేపీ ముందుగా ప్రకటించింది. 230 అసెంబ్లీ స్థానాలున్న మధ్యప్రదేశ్‌లో పాలక బీజేపీ కాంగ్రెస్ పార్టీ నుంచి గట్టి పోటీ ఎదుర్కొంటోంది.

## ఆ రెండు జిల్లాలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

**- మంత్రి కొప్పుల**



హైదరాబాద్ : అకాల వర్షాలు, వాతావరణంలో వస్తున్న మార్పులతో పలు జిల్లాలో విషజ్వరాలు ప్రభలకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జగిత్యాల , పెద్దపల్లి జిల్లాల్లో ని పలు ప్రాంతాల్లో అకాల వర్షాలు, వాతావరణంలో మార్పులతో గ్రామాల్లో విష జ్వరాలతో ప్రజలు బాధపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని జిల్లాల అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు ముమ్మరం చేయాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ వైద్యుల సలహాలు పాటించాలని సూచించారు. జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల కలెక్టర్లు సకాలంలో స్పందించి సహాయక చర్యలు తీసుకోవాలని అన్నారు.

## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ ..

## శ్రీవారి హుండీ ఆదాయం రూ. 4.76 కోట్లు



తిరుమల : కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువుదీరిన పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తిరుమల కు చేరుకుంటున్నారు. ఆదివారం సెలవుదినం కావడంతో ఆలయ పరిసర ప్రాంతాలలో భక్తుల రద్దీ పెరిగింది . 13 కంపార్టుమెంట్లలో భక్తులు స్వామివారి దర్శనంకోసం వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని ఆలయ అధికారులు వెల్లడించారు. నిన్న స్వామివారిని 79,242 మంది భక్తులు దర్శించుకోగా 36,039 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న మొక్కు ల ద్వారా హుండీకి రూ. 4.79 కోట్లు ఆదాయం వచ్చిందని వివరించారు.

**ఆగస్టు 24న శ్రీ తిరుమలనంబి 1050వ అవతార మహోత్సవాలు**

ప్రముఖ వైష్ణవాచార్యులు శ్రీ తిరుమలనంబి 1050వ అవతార మహోత్సవం ఆగస్టు 24న తిరుమలలోని దక్షిణ మాడ వీధిలో గల శ్రీ తిరుమలనంబి ఆలయంలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆలయంలో ఉదయం 9.30 గంటల నుంచి 16 మంది ప్రముఖ పండితులు శ్రీ తిరుమల నంబి జీవిత చరిత్రపై ఉపన్యసించనున్నారని వివరించారు.

## పార్ట్‌టైం జాబ్ ఆఫర్ పేరుతో టెకీకి స్కెచ్

## : రూ. 17 లక్షలు కొట్టేసిన స్కామర్లు



ముంబై : గత కొద్ది నెలలుగా దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ స్కామ్‌లు విచ్చలవిడిగా పెరుగుతున్నాయి. రోజుకో తరహా స్కామ్‌తో విద్యార్ధికులు, ఉన్నతోద్యోగులను కూడా సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టిస్తున్నారు. లేటెస్ట్‌గా ముంబైకి చెందిన ఓ టెకీని పార్ట్‌టైమ్ జాబ్ ఆఫర్‌తో నమ్మబలికి ఏకంగా రూ. 17 లక్షలకు స్కామర్లు మోసం చేసిన ఘటన కలకలం రేపింది. ప్రముఖ ఐటీ కంపెనీలో పనిచేస్తున్న 42 ఏండ్ల టెకీని ఈనెల 3న స్కామర్లు పార్ట్‌టైమ్ జాబ్ ఆఫర్ పేరుతో సంప్రదించారు. హోటల్ బుకింగ్స్‌కు సంబంధించి పార్ట్‌టైం జాబ్ చేస్తూ అదనంగా సంపాదించుకోవచ్చని ఓ మహిళతో పాటు మరో వ్యక్తి బాధితుడిని మభ్యపెట్టారు. ఆపై స్కామర్లు టెలిగ్రాం ద్వారా అతడికి లింక్ పంపారు. ముందుగా రిజిస్ట్రేషన్ చార్జీల కింద కొంత మొత్తం చెల్లించాలని అటు తర్వాత ఇతర ఫీజుల పేరుతో కొంత మొత్తం వసూలు చేశారు. ఆపై మెరుగైన రిటన్స్ వస్తాయని ఏకంగా రూ. 17.28 లక్షలు వసూలు చేశారు. కొద్దిరోజుల తర్వాత తనకు రావాల్సిన రిటన్స్ గురించి బాధితుడు నిలదీయగా స్కామర్ల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో మోసపోయానని గ్రహించిన టెకీ పోలీసులను ఆశ్రయించాడు. ఐటీ చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

## విషాదం.. వృద్ధ దంపతుల ఆత్మహత్య



రాజన్న సిరిసిల్ల : రాజన్న సిరిసిల్లలో విషాదం నెలకొని ఉంది. వృద్ధ దంపతుల ఆత్మహత్య కలకలం రేపుతుంది. జిల్లాలోని చందుర్తి మండలం అశిరెడ్డి పల్లె గ్రామంలో కనికపరపు దేవయ్య, లక్ష్మి దంపతులు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. గ్రామస్తులు, పోలీసులు తెలిపన వివరాల ప్రకారం .. ఆస్తి పంపకాల విషయంలో కొంతకాలంగా కొడుకులతో విభేదాలున్నాయని తెలిపారు. వారి వేధింపులు తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఆదివారం దంపతులు ఇంటి నుంచి బయటకు రాకపోవడంతో స్థానికులు గమనించి వేములవాడ ఏరియా ఆసుపత్రి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందారని వారిని పరీక్షించిన వైద్యులు నిర్ధారించారు.

## స్నేహితుడి కుమార్తెపై ప్రభుత్వ అధికారి లైంగికదాడి..

## పిల్స్ ఇచ్చి గర్భాన్ని నివారించిన భార్య



న్యూఢిల్లీ: ఉన్నత హోదాలో ఉన్న ఒక ప్రభుత్వ అధికారి స్నేహితుడి కుమార్తెపై పలుమార్లు లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆ బాలిక గర్భం దాల్చగా అతడి భార్య పిల్స్ ఇచ్చి నివారించింది. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. ఢిల్లీ మహిళా, శిశు అభివృద్ధి శాఖలో సీనియర్ అధికారిగా పని చేస్తున్న వ్యక్తి స్నేహితుడు 2020లో మరణించాడు. ఈ నేపథ్యంలో అతడి కుమార్తెను ఆ అధికారి తన ఇంటికి తీసుకెళ్లాడు. కాగా, 2020 నుంచి 2021 వరకు ఆ అధికారి స్నేహితుడి కుమార్తెపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ నేపథ్యంలో 14 ఏండ్ల వయసున్న ఆ బాలిక గర్భం దాల్చింది. ఈ విషయం తన భార్యకు చెప్పగా అతడికి ఆమె సహకరించింది. కుమారుడి ద్వారా గర్భం పోయే పిల్స్ తెప్పించి ఆ బాలికకు వేయించింది. అలా ఆమె ప్రెగ్నెన్సీని నివారించింది. మరోవైపు 12వ తరగతి చదువుతున్న బాధిత బాలిక పోలీసులను ఆశ్రయించింది. తండ్రి స్నేహితుడైన ప్రభుత్వ అధికారి పలు నెలలపాటు తనపై లైంగికదాడికి పాల్పడినట్లు ఆరోపించింది. తనకు ప్రెగ్నెన్సీ రాగా దానిని నివారించేందుకు అతడి భార్య పిల్స్ ఇచ్చినట్లు చెప్పింది. ఈ నేపథ్యంలో ఆ భార్యాభర్తలపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. వైద్య పరీక్షల కోసం బాధిత బాలికను ఆసుపత్రికి తరలించారు. మెజిస్ట్రేట్ ఎదుట ఆమె స్టేట్‌మెంట్ రికార్డ్ చేస్తామని పోలీస్ అధికారి తెలిపారు. దాని ఆధారంగా తదుపరి చర్యలు చేపడతామని వెల్లడించారు.

## ఇంటెల్‌లో కొనసాగుతున్న లేఆఫ్స్

## : 100 మందికి పైగా ఉద్యోగులపై వేటు

న్యూఢిల్లీ : ఆర్ధిక మందగమనంతో ఖర్చులు తగ్గించుకునేందుకు టెక్ దిగ్గజాలు కొలువుల కోతకు తెగబడుతున్నాయి. అమెరికన్ చిప్‌మేకర్ ఇంటెల్ (%×త్వశ్రీ శ్రీఖఎశీటటం%) వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా ఏకంగా వంద మంది ఉద్యోగులను తొలగించింది. నష్టాలు ఎదురవడంతో లేఆఫ్స్‌కు దిగుతున్నట్టు ఈ ఏడాది మేలో ఇంటెల్ ప్రకటించింది. స్థూల ఆర్ధిక వాతావరణం ప్రతికూలంగా ఉండటంతో తమ వ్యూహాలను వేగవంతం చేస్తున్నట్టు కంపెనీ తెలిపింది. దీర్ఘకాల వృద్ధి కోసం పెట్టుబడులు కొనసాగిస్తామని పేర్కొంది. అయితే ఎంతమంది ఉద్యోగులపై వేటు వేస్తున్నట్టు ఇంటెల్ స్పష్టం చేయలేదు. ఇక ఇంటెల్ లేటెస్ట్ లేఆఫ్స్ విషయానికి వస్తే జీపీయూ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, సిస్టమ్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ప్రోడక్ట్ మార్కెటింగ్ సహా పలు విభాగాల్లో ఉద్యోగులపై కంపెనీ వేటు వేసింది. కాగా అమెరికాలోని ఫాల్సన్ ఆర్అండ్‌డీ క్యాంపస్‌లో 89 మంది ఉద్యోగులు. శాన్‌జోన్, కాలిఫోర్నియాలో పనిచేసే 51 మంది ఉద్యోగులను విధుల నుంచి ఇంటెల్ తప్పించనుంది.

## కర్ణాటకలో కుప్పకూలిన డ్రోన్..

## ఆందోళనకు గురైన స్థానికులు



బెంగళూరు: భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి విభాగానికి (డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్‌కు) సంబంధించిన డ్రోన్ (అన్ మ్యాన్డ్ ఏరియల్ వెహికిల్– ఒకటి ఆదివారం ఉదయం కుప్పకూలింది. కర్ణాటక రాష్ట్రంలోని చిత్రదుర్గ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. డ్రోన్‌పై –14 నంబర్ ఉంది. ఒక్కసారిగా పంట పొలాల్లో డ్రోన్ కుప్పకూలడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు, డీఆర్‌డీవో అధికారులు ఘటనా ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, ఈ ఘటనలో డ్రోన్ పూర్తిగా ధ్వంసమైంది. ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదు.

## కొడుకు హిందూ బాలికను తీసుకెళ్లి పెళ్లి చేసుకున్నాడని

## ముస్లిం తల్లిదండ్రుల దారుణ హత్య



లక్నో: ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్‌లో ఘోరం జరిగింది. అబ్బాస్, కమ్రూల్ నిషా అనే ముస్లిం దంపతులు దారుణ హత్యకు గురయ్యారు. వారి కుమారుడు షౌకత్.. రూబీ అనే హిందూ బాలికను తీసుకెళ్లి పెళ్లి చేసుకోవడం ఈ జంట హత్యలకు దారి తీసింది. రూబీ తండ్రి రాంపాల్ మరో నలుగురు వ్యక్తులతో కలిసి షౌకత్ ఇంటిపై దాడి చేశాడు. ఇంట్లో ఉన్న అతని తల్లిదండ్రులను ఇనుప రాడ్‌లు, కర్రలతో దారుణంగా కొట్టి చంపారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. రూబీ తండ్రి రాంపాల్ సహా మరో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు. కాగా, షౌకత్, రూబీ కుటుంబాలు పక్కపక్కనే నివాసం ఉంటున్నాయి. దాంతో ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. రూబీ పేరెంట్స్ పెళ్లికి ఒప్పుకోకపోవడంతో 2020లో ఇద్దరూ లేచిపోయారు. దీనిపై రూబీ తండ్రి రాంపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అప్పటికి రూబీ మైనర్ కావడంతో పోలీసులు షౌకత్ అరెస్ట్ చేసి జైలుకు పంపించారు. ఇటీవలే జైలు నుంచి విడుదలైన షౌకత్.. ఇప్పుడు రూబీ మేజర్ కావడంతో మరోసారి లేపుకెళ్లి పెళ్లి చేసుకున్నాడు. దాంతో ఆగ్రహించిన రూబీ కుటుంబసభ్యులు షౌకత్ పేరెంట్స్‌పై దాడి చేసి హతమార్చారు.

## డీజిల్ లోడ్‌తో వెళ్తున్న ట్రక్కును

## ఢీకొట్టిన ప్యాసింజర్ బస్సు..

## 16 మంది దుర్మరణం



లాహోర్: పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం ఉదయం పిండి భట్టియాన్ సమీపంలో ఫైసలాబాద్ మోటార్‌వేపై డీజిల్ డ్రమ్ముల లోడ్ వెళ్తున్నతో ఉన్న ఓ ట్రక్కును ప్యాసింజర్ బస్సు ఢీకొట్టింది. దీంతో మంటలు చెలరేగి 16 మంది సజీవదహనమయ్యారు. మరో 15 తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. మృతుల్లో ఎక్కువగా మహిళలు, చిన్నారులే ఉన్నారని అధికారులు వెల్లడించారు. 40 మంది ప్రయాణికులతో కూడిన బస్సు కరాచీ నుంచి ఇస్లామాబాద్ వెళ్తుండగా ఆదివారం ఉదయం 4 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని జిల్లా పోలీస్ ఆఫీసర్ ఫహద్ తెలిపారు. ఇప్పటివరకు 16 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. క్షతగాత్రుల్లో నలుగురు పరిస్థితి విషమంగా ఉందన్నారు. కాగా, వజీరిస్థాన్ లోని గుల్మిర్‌కోట్ ప్రాంతంలో జరిగిన మరో ప్రమాదంలో 11 మంది కార్మికులు మృతిచెందారు. శనివారం రాత్రి ఉత్తర వజీరిస్థాన్‌లోని షావల్ ప్రాంతం నుంచి కార్మికులు వ్యాన్‌లో దక్షిణ వజీరిస్థాన్ ప్రాంతానికి వెళ్తుండగా గుల్మిర్‌కోట్ ప్రాంతంలో ల్యాండ్‌మైన్ పేలింది. దీంతో 11 మంది అక్కడికక్కడే చనిపోయారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

## అఖిలేష్ యాదవ్, నేను మంచి స్నేహితులం,

## తరచూ ఫోన్‌లో మాట్లాడుకుంటాం: రజినీకాంత్



లక్నో: స్టార్ హీరో రజినీకాంత్.. ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్‌తో సమావేశమయ్యారు. ఆదివారం ఉదయాన్నే అఖిలేష్ నివాసానికి వెళ్లిన రజినీకాంత్‌ను ఆయన సాదరంగా స్వాగతించారు. ఆ తర్వాత ఇద్దరూ కాసేపు మాట్లాడుకున్నారు. అనంతరం అఖిలేష్ నివాసం నుంచి బయటికి వచ్చిన రజినీకాంత్ మీడియాతో మాట్లాడారు. అఖిలేష్ యాదవ్‌ను తాను తొమ్మిదేళ్ల క్రితం ముంబైలో జరిగిన ఓ ఫంక్షన్‌లో కలిశానని, అప్పటి నుంచి తామిద్దరం స్నేహితులమయ్యామని రజినీ చెప్పారు. ఇద్దరం తరచూ ఫోన్‌లో మాట్లాడుకుంటామని అన్నారు. ఐదేళ్ల క్రితం కూడా తాను ఓ సినిమా షూటింగ్ కోసం లక్నోకు వచ్చానని, కానీ అతను లక్నోలో లేకపోవడంతో కలవలేకపోయానని అన్నారు. ఇప్పుడు ఆయన లక్నోలోనే ఉన్నాడని తెలుసుకుని కలిశానని చెప్పారు.

## కాన్వాయ్‌లోకి దూసుకొచ్చిన కారు..

## ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి తృటిలో తప్పిన ప్రమాదం



సూర్యాపేట : ఆంధ్రప్రదేశ్‌లోని గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ తృటిలో పెను ప్రమాదం నుంచి బయటపడ్డారు. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న ఆయన కాన్వాయ్‌లోని వాహనాలు సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం కాసింపేట వద్ద ఒకదానికొకటి ఢీకొన్నాయి. కాసింపేట వద్ద జాతీయ రహదారిపై ఆయన వంశీ కాన్వాయ్ వెళ్తుండగా.. మరో కారు అందులోకి వచ్చింది. దీంతో కాన్వాయ్‌లోని ఓ కారు డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో దాని వెనకున్న కారు ఢీకొట్టింది. అయితే వంశీ ప్రయాణిస్తున్న కారు అప్పటికే వెళ్లిపోవడంతో ఆయన క్షేమంగా బయటపడ్డారు. కాగా, ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి హానీ జరుగలేదు. ప్రమాదంలో ఒక వాహనం దెబ్బతినడంతో దానిని అక్కడే వదిలేసి మిగిలిన వాహనాలతో హైదరాబాద్ వెళ్లిపోయారు. కాగా, ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పోలీస్ కమాండ్ కంట్రోల్ ముందే ట్రాఫిక్ కష్టాలు





- అంబులెన్సులకు కూడా దారి విడవని వైనం
- నీలోఫర్ కేఫ్ తో నిత్యం టాపిక్ జామ్ లు
- కష్టమర్ల వాహన అక్రమ పార్కింగ్ తో
- రాజకీయ నాయకుల కోసం ప్రజల కష్టాలా.?
- చర్యలు తీసుకోవడంలో పోలీసుల వెనకడుగు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అది బంజారాహిల్స్ లోనే అత్యంత రద్దీ ప్రాంతం. దానికి తోడు ఈ మధ్యనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణకు తలమానికంగా నిర్మించిన పోలీస్ కమాండ్ కంట్రోల్ భవనం. అంతేకాకుండా అధికారపక్ష పార్టీ ఆఫీసు అయిన తెలంగాణ భవనం అక్కడే ఉండడం వల్ల రోజు విఐపి లు అధికార పార్టీ కార్యకర్తలు ప్రజలు వచ్చి వెళ్లే దారి. పేరు మోసిన హాస్పిటల్స్ కు బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 ను ఏదైనా అంబులెన్స్ వెళ్లాలన్న రావాలన్న అదే దారిని ఉపయోగిస్తారు.అయితే ఏదైనా ఎమర్జెన్సీ ఏర్పడి అంబులెన్స్ వెళ్లాలంటే పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ముందు వెలసిన నీలోఫర్ కేఫ్ తమ కస్టమర్ల వాహనాలను పార్కింగ్ పేరుతో నడిరోడ్డులో పార్కు చేయిస్తున్న వైనంతో అంబులెన్సులు,ఎమర్జెన్సీగా వెళ్లవలసిన వారు, ఆఫీసులకు వెళ్ళవలసిన వారు గంటల తరబడి ట్రాఫిక్ జామ్ తో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నీలోఫర్ కేఫ్ కు రోజు విఐపి ల పిల్లలతో పాటు, రాజకీయ పక్ష నేతలు, లోకల్ లీడర్లు రావడంతో నీలోఫర్ కేఫ్ మీద చర్యలు తీసుకోవడానికి పోలీసులు సైతం జంకుతున్నారు అనే వాదన వినబడుతుంది. నగరంలో ఎలాంటి సంఘటన జరిగినా కూడా వెంటనే స్పందించే కమిషనర్ కమాండ్ కంట్రోల్ కార్యాలయం ముందే అక్రమ పార్కింగ్ తో జరుగుతున్న ఈ తంతుకు ఎందుకు స్పందించడం లేదు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పార్కింగ్ అవకాశం లేని ఇలాంటి కేఫులు, రెస్టారెంట్లు,మాల్స్ మీద పోలీసులు ఎందుకు దృష్టి పెట్టడం లేదు, చర్యలు తీసుకోవడం లేదు వాళ్లకే తెలియాలి గతంలో హైదరాబాద్ నగర కమిషనర్ గా ఉన్న ఏకే ఖాన్ పార్కింగ్ లేని వ్యాపారాలను రోడ్డుపై అక్రమ పార్కింగ్ చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించే వాళ్లపై ఉక్కు పాదం మోపారు మరి ప్రస్తుత పోలీస్ బాస్ లు ఎందుకు మౌనం వహిస్తున్నారు. నిబంధనలు అప్పుడు ఇప్పుడు ఒకటే కదా.? మరి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో.?

# రహదారిపై అక్రమ నిర్మాణం

- లంచాలతో సర్దుకుపోతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు - అక్రమ నిర్మాణాలకు అండగా స్థానిక ప్రజాప్రతినిధులు



అడ్డగుట్ట (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ నియోజకవర్గంలోని అడ్డగుట్టలో అక్రమ నిర్మాణాలకు అండగా టౌన్ ప్లానింగ్ అధికారులు ఉంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. తాము పిర్యాదులు చేసిన ఏ మాత్రము పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. గల్లీలలో పేద ప్రజలు నిర్మాణం చేపడితే అడ్డుకునే అధికారులు ప్రధాన రహదారిపైనే రోడ్డు మీదకు ముందుకు వచ్చి మరీ అక్రమ నిర్మాణం చేపట్టిన పట్టించుకోక పోవడమేంటని ప్రశ్నిస్తున్నారు. అడ్డగుట్ట కూడలి గంగాజమున హెూటల్ ఎదురుగా మెడికల్ షాప్ యజమాని తన దుకాణం ముందు ఉన్న కాలి స్థలం దాదాపు 20గజాలు ముందుకు జరిగి గోడలు కట్టుకోవడమే కాకుండా అక్కడ కమర్షియల్ దుకాణం నిర్మాణం చేస్తున్న విషయాన్ని స్థానికులు ఫిర్యాదుతో అధికారులకు సమాచారం ఇచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు తెలుపుతున్నారు. లంచాలకు అలవాటు పడిన జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బందికి ప్రధాన రోడ్డుపైన ఉన్న ఈ నిర్మాణం ఎందుకు కనిపించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గతంలో నిర్మాణదారుడు రెసిడెన్షియల్ నిర్మాణానికి అనుమతులు తీసుకొని కమర్షియల్ నిర్మాణం చేశారని వాణిజ్య కార్యకలాపాలు జరపడమే కాకుండా భవనంపై సెల్ టవర్ ను ఏర్పాటు చేశారన్నారు. అధికారులకు లంచాలు ఇచ్చి ఇప్పుడు ఏకంగా సెట్ బ్యాక్ స్థలంలో మరింత ముందుకు జరిగి అక్రమంగా నిర్మాణం చేపట్టారని స్థానికులు వాపోతున్నారు. ఈ ప్రభుత్వంలో డబ్బుంటే ఏమైనా చేయవచ్చు ఎవరినైనా మేనేజ్ చేయవచ్చనడానికి ఇది నిదర్శనం అని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైన జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ ఉన్నత అధికారులు, స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఉప్పల్‌లో టికెట్ కోసం బద్ద శత్రువులు ఒకటయ్యారు

- ఎమ్మెల్సీ కవిత వద్దకు ఇద్దరు నేతలు
- బి ఎల్ ఆర్ కు టికెట్ ఇవ్వొద్దని రిక్వెస్ట్
- ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, బొంతు రామ్మోహన్ ఇద్దరిలో ఒకరికి టికెట్ ఇవ్వాలని



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం బీఆర్ఎస్ అధిష్ఠానం ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లు ఖరారు చేస్తున్నారన్న ప్రచారంలో రాజకీయాలు ఊపందుకుంటున్నాయి. టికెట్ ఫలానా వారికి ఇవ్వబోతున్నారనే వదంతుల నేపథ్యంలో తీవ్రంగా బేదాభిప్రాయాలు ఉన్నవారు కలిసిపోతున్నారు. తాజాగా ఉప్పల్ నియోజకవర్గంలో ఇలాంటి పరిణామమే జరిగింది. ఉప్పల్‌లో బండారి లక్ష్మా రెడ్డికి బీఆర్ఎస్ టికెట్ ఇస్తారనే ఊహాగానాలు బలంగా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో స్థానిక నేతలు, ప్రస్తుత ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఒక్కటయ్యారు. వీరిద్దరూ కలిసి ఎమ్మెల్సీ కవితను కలిశారు.ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, బొంతు రామ్మోహన్ తామిద్దరిలో ఒకరికి టికెట్ ఇచ్చేలా చూడాలని ఎమ్మెల్సీ కవితను కోరారు. బండారి లక్ష్మారెడ్డి కి టికెట్ ఇవ్వవద్దని కోరారు. అయితే ఈ విషయాన్ని తాను కెసిఆర్ దృష్టికి తీసుకెళ్తానని కవిత హామీ ఇచ్చినట్లుగా సమాచారం. ఆగస్టు 21న సోమవారం స్వయంగా సీఎం కేసీఆర్ ప్రగతి భవన్ వేదికగా అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తారని సమాచారం ఉన్న సంగతి తెలిసిందే. తొలి జాబితాలో భాగంగా 80 మంది వరకూ ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లు ప్రకటించే అవకాశం ఉంది. చాలా మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు రావని వాళ్లపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉందని దీంతో కొంత మంది సిట్టింగుల్లో ఆందోళన నెలకొంది. వీరిలో ఉప్పల్ సిట్టింగ్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డిని మార్చాలని బీఆర్ఎస్ అధిష్ఠానం నిర్ణయించినట్లుగా న వ మా చా ర ం. తె ల ం గా ణ లో చాలామంది ఎమ్మెల్యేలతో పాటు ఉప్పల్ లో సిట్టింగ్ ఎమ్మెల్యేకు టికెట్ ఇస్తే ఓటమి తప్పదని అభిప్రాయాలు రావడంతో మార్చాలని అధిష్ఠానం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇదే నియోజకవర్గంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బండారి లక్ష్మా రెడ్డి ఈసారి ఎమ్మెల్యే టికెట్ తనకే వస్తుందని ధీమాగా ఉన్నారు. ప్రతి రోజు వివిధ కాలనీల్లో సందర్శిస్తూ బి ఎల్ ఆర్ ట్రస్ట్ తో వారి మద్దతును కూడగట్టుకుంటున్నారు.

### ఒక్కోసారి ఒక్కొక్కరు గెలుపు..

2009లో ఏర్పడిన ఉప్పల్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీ అభ్యర్థి కూడా వరుసగా గెలవలేదు. 2009లో తొలిసారి కాంగ్రెస్ అభ్యర్థి బండారి రాజిరెడ్డి విజయం సాధించగా, 2014 లో బీజేపీ అభ్యర్థి ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ గెలిచారు. 2018 ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి భేతి సుభాష్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యారు. వచ్చే ఎన్నికల్లో ఉప్పల్ బరిలో దిగేందుకు సిట్టింగ్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డితో పాటు జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సోదరుడు బండారి లక్ష్మా రెడ్డి, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ భర్త మోతె శోభన్ రెడ్డి కూడా పోటీలో ఉన్నారు.

## టిడిపి చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన వెంపటి విజయకుమార్



తిరుమల (ప్రశ్న న్యూస్) టిటిడి చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన భూమా కరుణాకర్ రెడ్డికి ప్రజా ప్రశ్న దినపత్రిక ఎడిటర్ వెంపటి విజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

## 'ఇండియా' గెలిస్తే తమిళనాడులో 'నీట్' రద్దు.. తేల్చేసిన తమిళ సీఎం స్టాలిన్



తమిళ (ప్రశ్న న్యూస్) : రాష్ట్రంలో 'నీట్'ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తమిళనాడులోని అధికార డీఎంకే యువజన విభాగం నిన్న రాష్ట్రవ్యాప్తంగా నిరాహారదీక్షలు చేపట్టింది. ఈ ఒక్క రోజు దీక్షను మంత్రి ఉదయనిధి స్టాలిన్ ప్రారంభించారు. ఈ దీక్షలను ఉద్దేశించి ముఖ్యమంత్రి స్టాలిన్ ఓ ప్రకటన విడుదల చేస్తూ.. నీట్ రద్దు కోసం డీఎంకే చేస్తున్న పోరాటం రాజకీయ అభ్యర్థన కాదని, సామాజిక సమానత్వ విద్య కోరుకునే తమిళనాడు ప్రజల డిమాండ్ అని పేర్కొన్నారు. నిరాహారదీక్షలను విజయవంతం చేసిన వారికి సీఎం అభినందనలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో 'ఇండియా' కూటమి గెలిచి అధికారం చేపడితే రాష్ట్రంలో 'నీట్' ఉండదని స్పష్టం చేశారు. సాయంత్రం దీక్షల విరమణ అనంతరం ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రాణాలు బలిగొంటున్న నీట్‌ను రద్దు చేయాలని, లేదంటే తమిళనాడుకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఇదే డిమాండ్‌తో ఢిల్లీ వెళ్లి ప్రధాని నరేంద్రమోదీ ఇంటి ముందు ధర్నా చేద్దామని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి, మాజీ సీఎం పళనిస్వామికి ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా, నీట్-యూజీ పరీక్షకు మహారాష్ట్ర, కర్ణాటక తర్వాత అత్యధిక దరఖాస్తులు వస్తున్నది తమిళనాడు నుంచే కావడం గమనార్హం.

# గంగోత్రి వద్ద ఘోర ప్రమాదం...

## బస్సు లోయలో పడి ఏడుగురి మృతి

- గుజరాత్ కు చెందిన భక్తులతో గంగోత్రి నుంచి తిరిగొస్తున్న బస్సు
- ఓ లోయలో పడిపోయిన వైనం
- ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 35 మంది ప్రయాణికులు
- 27 మందిని కాపాడిన పోలీసులు



ఉత్తరాఖండ్ (ప్రశ్న న్యూస్) : ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ఉత్తర కాశీ జిల్లాలో గంగోత్రి వద్ద ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఓ బస్సు లోయలో పడిన ఘటనలో ఏడుగురు మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. లోయలో పడిన బస్సు నుంచి, స్థానికుల సాయంతో 27 మంది ప్రయాణికులను కాపాడారు. ప్రమాద సమయంలో బస్సులో 35 మంది ఉన్నట్టు గుర్తించారు. బస్సు శకలాల కింద చిక్కుకున్న మరో ప్రయాణికుడిని కాపాడేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. కాగా, ఆ బస్సు గుజరాత్ కు చెందిన భక్తులతో గంగోత్రి నుంచి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు. సహాయ చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ సంతాపం తెలియజేశారు. ఈ ఘటన నేపథ్యంలో, తమ ప్రభుత్వం ఉత్తరాఖండ్ సర్కారుతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతోందని వెల్లడించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588

2లో